www.vaarthavedhikasurya.com
RNI: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 20 | మంగళవారం | 24, జూన్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥



### బిజెపి ఎంపి రఘునందన్ రావుకు
## బెదిరింపులు

- చంపేస్తామంటూ మావోల పేరుతో కాల్
- ఎంపి ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు

హైదరాబాద్,జూన్ 23(వార్త వేదిక సూర్య): మెదక్ భాజపా ఎంపీ రఘునందన్‌రావుకు పీపుల్స్‌వార్ మావోయిస్టు పేరుతో బెదిరింపు కాల్ వచ్చింది. సోమవారం సాయంత్రంలోగా చంపుతామంటూ ఆగంతకుడు ఫోన్ చేశాడు. తాను మధ్యప్రదేశ్‌కు చెందిన మావోయిస్టునంటూ బెదిరించాడు. మేడ్చల్

మిగతా 2లో..



### చెదిరిపోతున్న
## ప్రజల ఇంటికల

- ప్రభుత్వ విధానాలతో ఖరీదైన వస్తువుగా ఇల్లు
- జిఎస్టీ, రిజిస్ట్రేషన్ ఛార్జీల మోతతో కుదేలు

హైదరాబాద్,జూన్23(వార్త వేదిక సూర్య): దేశంలో నిర్మాణరంగం ఖరీదైనదిగా మారుతోంది. ఇనుము, సిమెంట్, ఇసుకల ధరలు పెరగడం, అందుకు తగ్గట్లుగా భూమి, కూలీ రేట్లు కూడా అమాంతంగా పెరగడంతో నిర్మాణ రంగం కుదేలవుతోంది. సొంతంగా ఇంటిని కట్టుకోవాలన్న కల చెదరుతోంది. రుణాలు పొందేవారిపై వడ్డీల భారం పెరుగుతోంది. జిఎస్టీ వల్ల మరింత భారం పడుతోంది. దీనికితోడు ఇల్లు కొనాలనుకుంటున్న వారిపై రాష్ట్రంలో కూడా పన్నులు, రిజిస్ట్రేషన్

మిగతా 2లో..



## స్థానిక ఎన్నికలపై హైకోర్టులో విచారణ

- ఎన్నికల నిర్వహణకు 60రోజుల సమయం కావాలన్న ఇసి

హైదరాబాద్,జూన్23(వార్త వేదిక సూర్య): ఎన్నికలు నిర్వహించడానికి 60 రోజులు సమయం కావాలని ఎలక్షన్ కమిషన్ హైకోర్టును కోరింది. స్థానిక సంస్థల ఎన్నికల పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు సోమవారం విచారణ చేసింది. ఆరు నెలల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల కేసు విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా ప్రభుత్వం

మిగతా 2లో..

# నేడు రైతు భరోసా విజయోత్సవ సభ

## 201కి.మీ. ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి తెలంగాణ కేబినెట్ ఆమోదం

- ట్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మాణంలో కీలక నిర్ణయం
- చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు 201కి.మీ ఆమోదం
- కాళేశ్వరం కమిషన్‌కు కేబినేట్ మినిట్స్ నోట్ అందచేత
- కొత్తగా స్పోర్ట్స్ పాలసీకి కేబినేట్ ఆమోదం
- రైతుభరోసా విజయవంతంతో నేడు రైతునేస్తం సభ
- బనకచర్లపై రాజీపడేది లేదని నిర్ణయం
- కేబినేట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రి పొంగులేటి

హైదరాబాద్,జూన్23(వార్త వేదిక సూర్య): చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు 201కి.మీ మేర ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. కాళేశ్వరం కమిషన్ కోరిన మేరకు కేబినేట్ మినిట్స్ వివరాలు అందించాలని నిర్ణయించారు. అలాగే రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతుభరోసా జమ అయినందున మంగళవార రాష్ట్రవ్యాప్తంగా భరోసా రైతు నేస్తం సభలు నిర్వహించాలని నిర్ణయించారు.

సోమవారం సుదీర్ఘంగా భేటీ అయిన కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. భేటీలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి పొంగులేటి



శ్రీనివాస్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు. నేటితో రైతులందరికీ రైతుభరోసా పూర్తవుతుందని, 9 రోజుల్లో రూ. 9 వేల కోట్ల మొత్తాన్ని రైతులకు అందజేశామని

మిగతా 2లో..

## రైతుల సమక్షంలోనే సంబరాలు

**సచివాలయం రాజీవ్ విగ్రహం వద్ద నిర్వహణ**

**ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి తుమ్మల**



హైదరాబాద్: రైతు భరోసా విజయోత్సవ సభ ను మంగళవారం నాడు సచివాలయం ఎదురుగా గల రాజీవ్ గాంధీ విగ్రహ ఆవరణలో నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర వ్యవసాయ, సహకార,మార్కెటింగ్ జోళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. హైదరాబాద్ సెక్రటేరియట్ ముందు గల రాజీవ్ విగ్రహం ఆవరణ ప్రాంగణంలో మంగళవారం సాయంత్రం రైతు భరోసా విజయోత్సవం సభ నేపథ్యంలో చేపట్టబోయే ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల అధికారులతో కలిసి మంత్రి పరి శీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో పాటు సహచర మంత్రులు పాల్గొన్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతాంగానికి ప్రభుత్వం

మిగతా 2లో..



### జిల్లాల పర్యటనకు
## మీనాక్షి నటరాజన్

- జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలపై ఫోకస్
- గాంధీభవన్ భేటీలో పలు అంశాలపై సమీక్ష

హైదరాబాద్,జూన్23(వార్త వేదిక సూర్య): ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ మరోసారి జిల్లాల పర్యటనకు సిద్ధమయ్యారు. త్వరలోనే 10 ఉమ్మడి జిల్లాల్లో పర్యటించనున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో సోమవారం నియోజికవర్గ నేతలతో మాట్లాడిన మీనాక్షి నటరాజన్ కీలక ఆదేశాలు జారీ చేశారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం జై సంవిధాన్ కార్యక్రమంపై ప్రజల్లో

మిగతా 2లో..

### పేదల ఇళ్లపై, పోడు భూములపై
## బుల్డోజర్ దాడులు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు



హైదరాబాద్,జూన్ 23(వార్త వేదిక సూర్య): తెలంగాణలో పేదల ఇళ్లపై, పోడు భూములపై బుల్డోజర్ల దాడులు కొనసాగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు. హైదరాబాద్‌లోని పేదల ఇండ్లు కూల్చడం తర్వాత, ఇప్పుడు ఆదివాసీల పోడు భూములపైనా దాడులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. ట్విటర్ వేదికగా స్పందించిన కేటీఆర్, 'పేదలపైనా, అడవులపైనా ఇప్పుడు బుల్డోజర్లు దాడి చేస్తున్నాయి. పోడు భూముల్లో వ్యవసాయం చేసి జీవిస్తున్న ఆదివాసీలపై పోలీసులు దాడి చేయడం అమానుషం' అని పేర్కొన్నారు. ప్రభుత్వానికి పేదల పట్ల మానవత్వం లేదు, ఆడబిడ్డల పట్ల కనికరం లేదు

మిగతా 2లో..



### విమానయాన ప్రయాణరంగంపై
## సమగ్ర ఆడిట్

- అహ్మదాబాద్ ఘటనతో తేరుకున్న కేంద్ర ప్రభుత్వం
- అన్ని శాఖల్లో సమగ్రంగా ఆడిటింగ్ విధానం అమలు

న్యూఢిల్లీ,జూన్ 23(వార్త వేదిక సూర్య): అహ్మదాబాద్ విమాన ప్రమాద దుర్ఘటన తరవాత కేంద్ర అప్రమత్తం అయ్యింది. అనేక కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. విమాన ప్రయాణపై ప్రజల్లో

మిగతా 2లో..


## అవినీతిలో కూరుకున్న పార్టీ బీఆర్ఎస్

**రప్పారప్పా ఆ పార్టీ నేతలను జైలులో వేయాలి**

**హరీష్ రావు తప్ప మరెవ్వరూ ఆ పార్టీ నుంచి గెలవరు**

**28న నిజామాబాద్‌కు హోంమంత్రి అమిత్ షా రాక**

**నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ వెల్లడి**



నిజామాబాద్,జూన్23(వార్త వేదిక సూర్య): బిఆర్ఎస్ అవినీతిలో కూరుకుపోయిన పార్టీ అని బిజెపి ఎంపి ధర్మపురి అర్వింద్ మండిపడ్డారు. బిఆర్ఎస్ నేతలను రప్పా,రప్పా జైలులో వేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సిఎం రేవంత్ రెడ్డి ఉదయం బిఆర్ఎస్‌ను బెదిరించి సాయంత్రం మిలాఖత్ అవ్వొద్దని సూచించారు. ములాఖత్ అయితే కాంగ్రెస్ కు పుట్టగతులు ఉండవని జోస్యం చెప్పారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌లో మాజీ మంత్రి హరీష్ రావు తప్ప, ఎవరూ గెలవరు అని చెప్పారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు

మిగతా 2లో..

### ట్రాక్టర్లకు డీజిల్ పోయకపోవడమేనా
## మీరు తెచ్చిన మార్పు?

- పల్లెలపై మీకు ఉన్న పట్టింపు ఇదేనా?
- ట్రాక్టర్‌లో డీజిల్ లేక 20 రోజుల నుంచి చెత్త సేకరణ చేయడం లేదు
- గ్రామాలు స్వచ్ఛంగా ఉండాలని కేసీఆర్ ట్రాక్టర్లు ఇస్తే అందులో డీజిల్ కూడా పోయని పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉంది
- కాంగ్రెస్ అన్న మార్పు ఇదేనా?
- సఫాయి కార్మికులకు మూడు నెలల నుంచి జీతాలు కూడా ఇవ్వడం లేదు
- ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామని గొప్పలు చెబుతున్నారు
- రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతాయి కానీ చేతలు గడప కూడా దాటని పరిస్థితి
- మీకు హెలికాప్టర్‌లో ఇంధనం పోయడానికి డబ్బులు ఉంటాయి కానీ ట్రాక్టర్‌లలో డీజిల్ పోయడానికి డబ్బులు లేవు
- కాంట్రాక్టర్ల నుంచి 10 శాతం, 20 శాతం కమీషన్ వస్తేనే డబ్బులు రిలీజ్ చేస్తున్నారు.
- సఫాయి కార్మికులు కమీషన్ ఇవ్వరు కాబట్టి జీతాలు ఇవ్వడం లేదా?
- సీఎం రేవంత్ నెలకు ఒకసారి కూడా సచివాలయానికి పోవడం లేదు
- హైదరాబాద్ నుంచి ఢిల్లీకి తిరగడమే రేవంత్‌కి సరిపోతుంది



నర్సాపూర్,జూన్ 23(వార్త వేదిక సూర్య): నర్సాపూర్ పర్యటనలో భాగంగా మాజీ మంత్రి హరీష్ రావు, స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి చిప్పల్ తుర్తి గ్రామ సచివాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా హరీష్ రావు ఏమన్నారంటే.. డీజిల్ లేక గ్రామపంచాయతీ ముందు ఉన్న ట్రాక్టర్ ను 20 రోజుల నుండి తీసే పరిస్థితి లేదు. ట్రాక్టర్ డ్రైవర్, కార్మికుడు ఇక్కడే ఉన్నారు. వారిని అడిగితే డీజిల్ లేక ట్రాక్టర్‌ని తీయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

చెత్త సేకరణకు ట్రాక్టర్ రావడంలేదని ఇక్కడ ప్రజలు కూడా తీవ్ర ఆగ్రహం

మిగతా 2లో..



### ఉప ఎన్నికల్లో
## సత్తా చాటిన ఆప్

- గుజరాత్, పంజాబ్‌లో సీట్లు నిలబెట్టుకున్న ఆమ్ ఆద్మీ
- కేరళలో ఎల్డీఎఫ్‌కు షాక్..కాంగ్రెస్ వశమైన నిలంబర్
- రాజ్యసభకు వెళ్లడం లేదన్న ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్

న్యూఢిల్లీ, జూన్ 23(వార్త వేదిక సూర్య): గుజరాత్, పంజాబ్ ఉప ఎన్నికల్లో ఆప్ సత్తా చాటింది. గుజరాత్‌లో బిజెపికి ఓటమి తప్పలేదు. దేశ వ్యాప్తంగా జూన్ 19న ఐదు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగ్గా.. సోమవారం ఓట్ల లెక్కింపు చేపట్టారు. ఈ ఉప ఎన్నికల్లో గుజరాత్‌లో ఆప్ ఒక స్థానాన్ని కైవసం చేసుకొని సత్తా చాటింది. విశావదర్ సీటు నుంచి భాజపా అభ్యర్థి కిరీట్ పటేల్‌పై ఆప్ నేత గోపాల్ ఇటాలియా 17వేల పైచిలుకు ఓట్లతేడాతో విజయం సాధించారు. గుజరాత్‌లో భాజపాకు పూర్తి ఆధిపత్యం ఉన్నప్పటికీ..

మిగతా 2లో..



### ఉజ్జయిని మహంకాళి బోనాలకు
## సిఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం

- సిఎంను కలిసి పత్రిక అందించిన మంత్రులు
- 25 నుంచి 29 వరకు ట్యాంక్‌బండ్‌పై చేతివృత్తుల ప్రదర్శన

హైదరాబాద్,జూన్23(వార్త వేదిక సూర్య): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాల ఆహ్వానం అందింది. ఆషాడంలో ఉజ్జయిని మహాకాళి బోనాలకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ నెల 25 నుంచి ఆషాడంతో బోనాల సందడి నెలకొననుంది. అయితే తొలి ఆదివారం గోల్కొండ బోనాలతో సందడి నెల కొంటుంది. తరవాత ఉజ్జయిని మహాకాళి బోనాలు, తరవాత లాల్‌దర్వాజ బోనాలు జరుగనున్నాయి. ఈ క్రమంలో ఉజ్జయిన మహంకాళి బోనాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు సిఎం రేవంత్ రెడ్డికి అందచేశారు. ఇదిలావుంటే .బోనాల ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లో వెనుకబడిన

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## బిజెపి ఎంపి రఘునందన్ రావుకు బెదిరింపులు

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా దమ్మాయిగూడలో ఓ ప్రైవేటు పాఠశాల కార్యక్రమానికి ఎంపీ హాజరైన సమయంలో ఈ ఘటన జరిగింది. ఈ ఫోన్‌కాల్‌ను రఘునందన్ పీఏ లిఫ్ట్ చేశారు. బెదిరింపు కాల్‌పై డీజీపీ, మెదక్ జిల్లా ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులకు రఘునందన్ ఫిర్యాదు చేశారు. బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావుని చంపేస్తామని పీపుల్స్ వార్ మావోయిస్టుల పేరుతో ఫోన్ చేసి బెదిరించారు. సోమవారం సాయంత్రంలోగా చంపుతామంటూ ఎంపీని హెచ్చరించారు. తాను మధ్యప్రదేశ్‌కి చెందిన మావోయిస్టునని ఓ ఆగంతకుడు ఫోన్‌లో బెదిరింపులకు పాల్పడ్డాడు. అయితే ఆ ఫోన్ కాల్‌ని రఘునందన్‌రావు పీఏ ఎత్తాడు. 912143352974 నంబర్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. దమ్ముంటే కాపాడుకోండి అంటూ రఘునందన్‌ని ఆగంతకుడు బెదిరించాడు. ఈ సంఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. సోమవారం మేడ్చల్ జిల్లాలోని దమ్మాయిగూడలో రఘునందన్ రావు పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎంపీ పాల్గొన్నారు. ఈ సమయంలోనే రఘునందన్‌రావుకి ఆగంతకుడి నుంచి ఫోన్ వచ్చింది. వెంటనే రఘునందన్ రావు అప్రమత్తమై తెలంగాణ డీజీపీ జితేందర్‌కి, సంగారెడ్డి ఎస్పీకి, ఇతర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. రఘునందన్ రావు ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాల్ నెంబర్ ఆధారంగా విచారణ చేస్తున్నారు. ఎక్కడ నుంచి ఈ కాల్ వచ్చిందనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ విషయంపై బీజేపీ అగ్రనేతలు ఎంపీ రఘునందన్‌రావుకి ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు.

## చెదిరిపోతున్న ప్రజల ఇంటికల

(మొదటి పేజీ తరువాయి)

ఛార్జీలు పడుతున్నాయి. వీటికి తోడు స్టీలు, సిమెంట్, లేబర్ ఛార్జీలు, ఇతరత్రా మెటీరియల్ ఛార్జీలు విపరీతంగా పెరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఇవన్నీ సమీక్షించాలి. అప్పుడే మధ్యతరగతి వారు సొంతంగా ఇల్లు కొనుక్కోగలరు. అందుకే ప్రభుత్వం అందించే ఇంటికోసం పేదలు ఎదురు చూస్తున్నారు. చివరకు వారిచ్చే చిన్ని ఇంటి కోసం ఆశపడుతున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఊరూవాడా ప్రచారం జోరుగా సాగుతోంది. ఏడాదిన్నరగా దీనికి సంబంధించి పక్కా కార్యాచరణ జరగేలదు. గ్రామాల్లోమాత్రం కాంగ్రెస్ నేతలు ఊదరగొడుతున్నారు. పేదలు ఇల్లు కట్టుకునే పరిస్థితి లేకుండా పోయింది. ఇలా ఎంతమందికి ఇందరమ్మ ఇళ్లు కట్టిస్తారు. మిగతా పేదవారి పరిస్థితి ఏంటన్నది పాలకులు ఆలోచించడం లేదు. ప్రజలపై రకరకాల పన్నులతో పీల్చి పిప్పి చేస్తున్నారు. ఒకప్పుడు మధ్యతరగతి వారు సునాయాసంగా ఓ ఫ్లాట్ కొనుక్కోగలిగేవారు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. హైదరాబాద్ లాంటి నగరంలో కోటిన్నర లేనిదే ఓ అపార్ట్‌మెంట్ రావడం లేదంటే ఇది అభివృద్ధి అవుతుందా.. లేక సామాన్యులకు ఇల్లు అందుబాటులో లేకపోవడమా అన్నది ఆలోచన చేయాలి. ఇందులో జివిఎస్టీ పదినుంచి 12 లక్షలు, రిజిస్ట్రేషన్‌కు ఓ పది నుంచి 12 లక్షలు కట్టాలంటే ఎంత భారం పడుతుందో ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. తెలంగాణలో రుణం తీసుకుంటే..అదనంగా ప్రభుత్వానికి మరో 50వేలు అప్పనంగా చెల్లించాల్సి వస్తోంది. గత కెసిఆర్ ప్రభుత్వం పెట్టిన భిక్ష ఇది. ఇలాంటి అడ్డగోలు విధానాలను ప్రభుత్వాలు సమీక్షించాలి. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం అన్న పదాలు వినడానికి బాగానే ఉంటాయి. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపుచ్చితే మార్పు రాదు. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందని అంటున్నారు. నిజానికి ఇదొక్కటే దేశాన్ని, ప్రజలను అగాధంలోకి నెట్టుతోందని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ధ అబద్ధం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది. బ్యాంకులను సంస్కరించాల్సిన అవసరం ఉంది.

## స్థానిక ఎన్నికలపై హైకోర్టులో విచారణ

(మొదటి పేజీ తరువాయి)

తరఫున న్యాయవాదులు తమ వాదనలను కోర్టుకు వివరించారు. ఎన్ని రోజుల్లో ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహిస్తుందో చెప్పాలని హైకోర్టు పిటీషనర్లను ప్రశ్నించింది. గత ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని.. ఎందుకు ఎన్నికలు నిర్వహించలేదని న్యాయస్థానం నిలదీసింది. తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే పూర్తి అవ్వలేదని కొంత సమయం కావాలని కోర్టుని ప్రభుత్వం కోరింది. ఎన్నికలు నిర్వహించడానికి మరో 60 రోజులు సమయం కావాలని ఎలక్షన్ కమిషన్ అడిగింది. ఎన్నికలైనా పెట్టాలని లేదా పాత సర్పంచ్‌లనే కొనసాగించాలని పిటీషనర్లు వాదనలు వినిపించారు. ఆరు నెలల్లో ఎన్నికలు పూర్తి చేయాలని నిబంధన ఉందని.. కానీ ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహించలేదని పిటీషనర్లు వాదనలు వినిపించారు. కాగా 2024 ఫిబ్రవరి 1వ తేదీన తెలంగాణ సర్పంచ్‌ల పదవీకాలం ముగిసింది. స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. పిటిషనర్లు, ప్రభుత్వం, రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ వాదనలు విన్న తర్వాత న్యాయస్థానం ఈ తీర్పు ఇచ్చింది. ఎన్నికలు నిర్వహణకు సమయం కావాలని ప్రభుత్వం కోరడంతో తెలంగాణ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది.

### పేదల ఇళ్లపై, పోడు భూములపై
## బుల్డోజర్ దాడులు

(మొదటి పేజీ తరువాయి)

అని వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలేకపోయిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు వాటిని మరిపించేందుకు బలవంతపు చర్యలకు దిగుతోందని కేటీఆర్ ఆరోపించారు. 'హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో హైదరాబాద్‌లో పేదల ఇండ్లను కూల్చడం మొదలై.. పరిశ్రమల పేరుతో లగచర్ల, దిలావర్‌పూర్, పెద్ద ధన్వాడ, చారగొండ, సిరసనగండ్లలో రైతుల భూములపైనా దాడులు జరుగుతున్నాయి' అని చెప్పారు. పట్నం, పల్లె తేడా లేకుండా బుల్డోజర్లను పంపి ప్రజలను బెదిరించడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంగా మారిందని కేటీఆర్ ఆగ్రహించారు. 'ఇది కేవలం భూసేకరణ కాదు.. ప్రజల జీవనాధారాలపై కక్షసాధింపు చర్యలు. పేదల మీద కూల్చే, కాల్చే విధానాలే కాంగ్రెస్ పాలనకు గుర్తుగా మారుతున్నాయని విమర్శించారు.

### నేడు రైతు భరోసా
## విజయోత్సవ సభ

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. రైతుభరోసా కార్యక్రమం పూర్తయిన నేపథ్యంలో మంగళవారం సాయంత్రం 4 గంటలకు సచివాలయంలో రైతుల సమక్షంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు చెప్పారు. ఈ మేరకు కేబినెట్ నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాల్లోనూ పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించనున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రి మండలితో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలు, బనకచర్లపై చర్చ జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై పీసీ ఘోష్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖపై కేబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కి గత కేసీఆర్ ప్రభుత్వంలో మంత్రివర్గ ఆమోదం ఉందా లేదా అనే అంశంతో పాటు పూర్తి వివరాలను ఈ నెల 30వ తేదీలోగా కమిషన్‌కి అందివ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. పీసీ ఘోష్ కమిషన్‌కు మినిట్స్‌తో కూడిన పూర్తి నివేదిక ఇవ్వాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే స్పోర్ట్స్ పాలసీని కేబినెట్ ఆమోదించింది. మంగళవారం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా విజయోత్సవ సభలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన 9 లక్షల ఫిర్యాదులను స్పెషల్ డ్రైవ్ ద్వారా క్లియర్ చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. కాగా, మంత్రివర్గ సమావేశానికి కొత్తగా బాధ్యతలు చేపట్టిన మంత్రులు వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి హాజరయ్యారు. 'వ్యవసాయం దండగ కాదు.. పండుగ అనేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి పొంగులేటి అన్నారు. తెలంగాణ నీటి వాటాను ఏపీకి అప్పగిస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారు. బనకచర్ల బంకను మా ప్రభుత్వానికి రుద్దాలని ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రాజెక్టు విషయంలో చట్టపరంగా, న్యాయపరంగా ముందుకెళ్తాం. గోదావరి జలాల్లో ఒక్క చుక్క కూడా వదులుకోవద్దని నిర్ణయం తీసుకున్నాం. గోదావరి జలాల విషయంలో జులై మొదటి వారంలో కేంద్రం వద్ద రాష్ట్ర ప్రభుత్వ వాదనలు వినిపిస్తాం. కాళేశ్వరంపై ఈనెల 30లోపు కమిషన్‌కు పూర్తి వివరాలు ఇవ్వాలని నిర్ణయించాం. కాళేశ్వరానికి గత ప్రభుత్వ మంత్రివర్గ ఆమోదం ఉందా? లేదా? వివరాలు ఇవ్వాలని నిర్ణయించాం' అని పొంగులేటి వివరించారు. నూతన క్రీడా పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. క్రీడా కోటాలో రిజర్వేషన్లు పెంచాలని, క్రీడాకారులను ప్రోత్సహించేలా పారితోషికాలు ఇవ్వాలని నిర్ణయించింది. మీడియా సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి కూడా పాల్గొన్నారు.

### జిల్లాల పర్యటనకు
## మీనాక్షి నటరాజన్

(మొదటి పేజీ తరువాయి)

అవగాహన పెంచాలని నేతలకు సూచించారు మీనాక్షి నటరాజన్. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత నాయకులపై ఉందని అన్నారు. గాంధీభవన్‌లో జరిగిన సమావేశంలో ఈ మేరకు చర్చించారు. పిసిసి చీఫ్ మహేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో భేటీ జరిగింది. సీనియర్, జూనియర్ తేడా లేకుండా సమన్వయంతో కలిసి పనిచేయాలని నేతలకు సూచించారు మీనాక్షి నటరాజన్.త్వరలోనే ఉమ్మడి జిల్లాల్లో పర్యటించనున్న మీనాక్షి నటరాజన్.. ఒక్కో గ్రామంలో నియోజకవర్గ నేతలు రాత్రి బస చేసి పరిసరాలను శుభ్రం



చేయాలని ఆదేశించారు.

నామినేటెడ్ పోస్టులు రాని వారికి చోటు కల్పిస్తామని మీనాక్షి నటరాజన్ హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా.. సామాజిక న్యాయానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని, దాని ఆధారంగానే ఇటు పార్టీలో అటు ప్రభుత్వంలో పదవుల పంపిణీ జరుగుతుందని ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్?చార్జి మీనాక్షి నటరాజన్ అన్నారు. పార్టీలో సీనియారిటీతో పాటు సిన్సియారిటీని ప్రాతిపదికగా తీసుకొని పదవులు ఇస్తామని స్పష్టం చేశారు. శుక్రవారం పీసీసీ అబ్జర్వర్లు, అన్ని జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ జూమ్ మీటింగ్‌లో మాట్లాడారు.

నియోజకవర్గాల వారీగా పీసీసీ అబ్జర్వర్లు ఇచ్చిన నివేదిక ఆధారంగా జిల్లా, మండల అధ్యక్షులను ఏ ప్రాతిపదికన నియమించాలి? ఎవరిని నియమించాలి? అనే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం పార్టీ నేతలను ఉద్దేశించి మీనాక్షి నటరాజన్ మాట్లాడారు. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచనకు అనుగుణంగా సమాజంలో ఎవరి వాటా వారికే అనే సిద్ధాంతంతో ముందుకు సాగుతామని చెప్పారు. ఇప్పటి వరకు ఇచ్చిన ప్రతి పదవిలోనూ సామాజిక న్యాయం పాటించామని, ఇకపై కూడా ఇదే పద్ధతిని పాటిస్తామని అన్నారు.

## ట్రాక్టర్లకు డీజిల్ పోయకపోవడమేనా మీరు తెచ్చిన మార్పు?

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తం చేస్తున్నట్టు వారు చెప్పారు. ట్రాక్టర్‌కి కనీసం సర్వీసింగ్ చేసే పరిస్థితి లేదు. ట్రాక్టర్‌కి ఇన్సూరెన్స్ చేపియ్యడం లేదు. రోడ్ టాక్స్ కట్టడం లేదు. చివరికి డీజిల్‌కి కూడా డబ్బులు లేకతాళాలు ఎంపీడీవోకి అప్పచెప్పినమని కార్మికులు చెబుతున్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని తేవాలని కేసీఆర్ రాష్ట్రంలోని ప్రతి గ్రామపంచాయతీకి ట్రాక్టరు, ట్రాలీ, ట్యాంకరు ఇచ్చి ఇంటింటికీ చెత్తబుట్టలిచ్చి, డంప్ యార్డులు నిర్మించి స్వచ్ఛ మైన పల్లెలుగా తయారు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేసీఆర్ ఇచ్చిన ట్రాక్టర్లకు డీజిల్ పోయలేని పరిస్థితిలో ఉంది. మార్పు మార్పు అంటే కేసీఆర్ ఇచ్చిన ట్రాక్టర్లకు డీజిల్ పోయక పోవడమేనా? ఇదేనా మీరు తెచ్చిన మార్పు?

వర్షాకాలం వచ్చింది అంటు రోగాలు వ్యాపిస్తాయి. చెత్త సేకరణ జరగకపోతే దోమలు పెరిగి మలేరియా, డయేరియా లాంటి రోగాలు వస్తాయి. దీనికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం బాధ్యత వహించాలి. మాటలు కోటలు దాటుతాయి కానీ చేతలు గడప కూడా దాటని పరిస్థితి రేవంత్ రెడ్డి ప్రభుత్వంది. ఎక్కడైనా మంచినీళ్ళ పైపులు పగిలిపోతే కూడా వాటిని రిపేర్ చేసే పరిస్థితి లేదు.

సఫాయి కార్మికులకు మూడు నెలల నుంచి జీతాలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సఫాయి కార్మికులకు కుటుంబ పోషణ కూడా కష్టంగా మారింది. ఈ గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న సెక్రెటరీని అడుగుతే భయపడుతూ.. ఇప్పటివరకు 80 వేల రూపాయల తన సొంత నిధులను గ్రామపంచాయతీకి ఖర్చులు పెట్టాను అని చెప్పారు. ఆ పెట్టిన 80,000 ప్రభుత్వం ఎప్పుడు ఇస్తుందో కూడా తెలియదు.

110 వీధి దీపాలు ఉంటే 80 వీధి దీపాలు కాలిపోయి 30 మాత్రమే పని చేస్తున్నాయి. కనీసం గ్రామాల్లో వీధి దీపాలు పెట్టె పరిస్థితిలో కూడా ఈ ప్రభుత్వం లేదా? సీఎం రేవంత్ పాలనలో BRS నేతలపై అక్రమ కేసులు, దొంగ కేసులు పెట్టడమే సరిపోతుంది. మీకు హెలికాప్టర్ లో ఇంధనం పోయడానికి డబ్బులు ఉంటాయి కానీ ట్రాక్టర్లలో డీజిల్ పోయడానికి డబ్బులు లేవు. కాంట్రాక్టర్ల నుంచి 10 శాతం, 20 శాతం కమీషన్ వస్తేనే డబ్బులు రిలీజ్ చేస్తున్నారు. సఫాయి కార్మికులు కమీషన్ ఇవ్వరు కాబట్టి జీతాలు ఇవ్వడం లేదా..?

కేసీఆర్ పాలనలో దేశానికి ఆదర్శంగా తెలంగాణ పల్లెలు ఉండేవి. ఇప్పుడు రాష్ట్రం అంతా అస్తవ్యస్తం అయ్యింది. సీఎం రేవంత్ నెలకు ఒకసారి కూడా సచివాలయానికి పోవడం లేదు. హైదరాబాద్ నుంచి ఢిల్లీకి తిరగడమే రేవంత్‌కి సరిపోతుంది. ఎంతసేపు BRS నేతలను అరెస్టులు చేయడం, కేసులు పెట్టడం కాదు. ఎప్పుడూ జూబ్లీహిల్స్ ప్యాలెస్, కమాండ్ కంట్రోల్ రూమ్ లో కూర్చుంటే మీకు సమస్యలు తెలుస్తాయా?

### ఉప ఎన్నికల్లో
## సత్తా చాటిన ఆప్

(మొదటి పేజీ తరువాయి)

2007 నుంచి విశావదర్ స్థానాన్ని గెలుచుకోలేకపోతోంది. అయితే, గత ఎన్నికల్లో ఈ సీటులో ఆప్ కైవసం చేసుకున్నప్పటికీ.. ఎమ్మెల్యే భూపేంద్ర భయానీ రాజీనామా చేసి భాజపాలో చేరారు. దీంతో ఆ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో మళ్లీ ఆప్ విజయం సాధించింది. అలాగే, గుజరాత్‌లో కాడి అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో భాజపా అభ్యర్థి రాజేంద్ర చావ్డా విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి రమేశ్ చావ్డాపై జయకేతనం ఎగురవేశారు. పంజాబ్‌లోని లుథియానా వెస్ట్ సీటుకు జరిగిన ఉప ఎన్నికల్లో అధికార ఆప్ విజయకేతనం ఎగురవేసింది. కాంగ్రెస్ అభ్యర్థి భరత్ భూషణ్ ఆషుపై ఆప్ అభ్యర్థి, రాజ్యసభ ఎంపీ సంజీవ్ అరోడా 10,637 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఇక్కడ ఆప్ అభ్యర్థి అరోడాకు 35,179 రాగా.. కాంగ్రెస్ అభ్యర్థి ఆషుకు 24,542 ఓట్లు, భాజపా అభ్యర్థి జివాన్ గుప్తాకు 20,323 ఓట్లు; అకాలీదళ్ అభ్యర్థికి కేవలం 8,203 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. ఇక్కడ ఆప్ ఎమ్మెల్యే గురుప్రీత్ బస్సీ గోగి మరణంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. గుజరాత్‌లోని విశావదర్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో ఆప్ విజయం సాధించడంపై కేజ్రీవాల్ హర్షం వ్యక్తం చేశారు. గుజరాత్ ప్రజలు భాజపాతో విసిగివేసారిపోయారని, ఇప్పుడు వారంతా ఆప్‌వైపే చూస్తున్నారన్నారు. గుజరాత్‌లో రెండు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు
జరగ్గా.. విశావదర్‌లో ఆప్ అభ్యర్థి విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడుతూ.. ఆప్‌ని ఓడించేందుకు భాజపా, కాంగ్రెస్ పంజాబ్, గుజరాత్ ఎన్నికల్లో పోటీ చేస్తే.. ప్రజలు వారిని తిరస్కరించారన్నారు. పంజాబ్‌లోని లుథియానా పశ్చిమ స్థానంలోనూ ఆప్‌ను గెలిపించడం ద్వారా పంజాబ్ ప్రజలు తమ ప్రభుత్వ పనితీరుకు ఆమోదం తెలిపారన్నారు. గుజరాత్‌లో భాజపా, ఆప్ మధ్యే ప్రత్యక్ష పోటీ ఉందన్న ఆయన.. భాజపాకు కాంగ్రెస్ కీలుబొమ్మగా మారిపోయిందని ఆరోపించారు.
ఈ క్రమంలో రాజ్యసభకు ఎంట్రీ ఇవ్వబోతున్నారంటూ జరుగుతోన్న ప్రచారంపై ఆప్ జాతీయ కన్వీనర్, దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. తాను రాజ్యసభకు వెళ్లడంలేదని స్పష్టం చేశారు. పంజాబ్‌లోని లుథియానా పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో ఆప్ అభ్యర్థిగా బరిలో నిలిచిన ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు సంజీవ్ అరోడా విజయం సాధించారు. దీంతో ఆయన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తే..ఖాళీ అయ్యే ఈ స్థానం నుంచి కేజ్రీవాల్ పెద్దలసభలో అడుగుపెట్ట బోతున్నారంటూ విపక్షాలు పలు వ్యాఖ్యానాలు చేస్తూ వచ్చాయి. అయితే, తాను రాజ్యసభకు వెళ్లట్లేదని స్పష్టత ఇచ్చిన కేజ్రీవాల్.. ఖాళీ అయ్యే రాజ్యసభ సీటు నుంచి ఎవరు పోటీ చేయాలనేది ఆప్ రాజకీయ వ్యవహారాల కమిటీ నిర్ణయం తీసుకుంటుందన్నారు. మరోవైపు, కేరళలో నిలంబర్ అసెంబ్లీ నియోజక వర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో అధికార ఎల్డీఎఫ్‌కు షాక్ తగిలింది. ఈ సీటులో కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ అభ్యర్థి ఆర్యదాన్ షౌకత్ సీపీఎం అభ్యర్థిపై 11,077 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. షౌకత్ ప్రముఖ కాంగ్రెస్ నేత ఆర్యదాన్ ముహమ్మద్ తనయుడు. గత ఎన్నికల్లో ఎల్డీఎఫ్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన పీవీ అన్వర్ రాజీనామాతో ఈ సీటుకు ఉప ఎన్నిక అనివార్యమైంది. మరోవైపు, పశ్చిమ బెంగాల్‌లోని కాలీగంజ్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ విజయం సాధించింది. టీఎంసీ అభ్యర్థి అలీఫా అహ్మద్‌కు 32,308 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థికి కేవలం 13,144 ఓట్లు మాత్రమే వచ్చాయి. భాజపా అభ్యర్థి 11,987 ఓట్లతో మూడో స్థానానికి పరిమితమయ్యారు. టీఎంసీ సిట్టింగ్ ఎమ్మెల్యే నసీరుద్దీన్ అహ్మద్ మృతితో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యం కాగా.. ఆయన కుమార్తె అలిఫా అహ్మద్‌ను దీదీ బరిలో నిలిపారు.

### విమానయాన ప్రయాణరంగంపై
## సమగ్ర ఆడిట్

(మొదటి పేజీ తరువాయి)

భయాందోళనలు తొలగించడంతో పాటు, ప్రమాదాల నివారణకు కఠిన చర్యలకు ఉపక్రమించింది. భారతదేశంలో వాయు రవాణా వ్యవస్థను సమగ్రంగా అంచనా వేసేందుకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ అవియేషన్ కొత్తగా స్పెషల్ ఆడిట్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కొత్త ఆడిట్ విధానంతో వాయు రవాణా రంగం అన్ని శాఖలను సమగ్రంగా పరిశీలించనుంది. దీంతో పాటు ఇలాంటి ఆడిట్‌లు కేవలం విమానాలు నడపగలిగే పనితీరును మాత్రమే కాకుండా, విమానాశ్రయాల మెయింటనెన్స్, శిక్షణ సంస్థలు, గ్రౌండ్ హ్యాండ్లింగ్ ఏజెన్సీల పనితీరును కూడా చెక్ చేయనున్నాయి. ప్రస్తుతం భారతదేశంలోని వాయు రవాణా పరిశ్రమలో భద్రతా పరిశీలనలు ఎక్కువగా విభాగాల మధ్య బిడ్ పద్ధతుల్లో జరుగుతాయి. వివిధ విభాగాల నుంచి చేసిన పర్యవేక్షణలు మాత్రమే చేసేవిగా ఉంటాయి. ఉదాహరణకు ఎయిర్ లైన్స్ విషయంలో భద్రతా తనిఖీలు, విమానాశ్రయాలలోని భద్రత, విమానాల లోడ్ ఆపరేషన్స్ మొదలైనవి ప్రత్యేకంగా నిర్వహిస్తారు. ఈ విధానంలో ప్రతీ అంశం కూడా ఒక్కో విభాగం కింద చేసేవిగా ఉంటాయి. ఈ కొత్త స్పెషల్ ఆడిట్ విధానం ఆయా విభాగాలను విడివిడిగా చూసే బదులు, వాటిని సమగ్రంగా చూసే కార్యక్రమాన్ని రూపొందించింది.

ఇటీవల అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్లే ఎయిర్ ఇండియా విమానం ఆకస్మికంగా క్రాష్ అయ్యింది. ఈ ఘటన తర్వాత భద్రతా వ్యవస్థలో కొన్ని లోపాలు, మార్పుల అవసరాన్ని ప్రస్తావించింది. దీంతో, ఆఉఅం ఈ కొత్త ఆడిట్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ విధానం ప్రకారం ప్రత్యేక మల్టీడిసిప్లినరీ జట్లు ఏకతాటిపై పనిచేస్తాయి. ఈ జట్లలో ఆఉఅం నుంచి వివిధ విభాగాల అధికారులు ఉంటారు. ఉదాహరణకు లట్ స్టాండర్డ్స్, ఎయిర్ సేఫ్టీ, ఎయిర్ వర్ధనెస్, ఎరోడ్రోమ్ స్టాండర్డ్స్, ఎయిర్ నావిగేషన్ వంటి విభాగాలు ఉంటాయి. అవసరమైతే, బయటి నిపుణుల సహాయం కూడా తీసుకుంటారు. భద్రతా నిర్వహణ వ్యవస్థ ఏర్పాటు ద్వారా ఎప్పటికప్పుడు ఉండే ఆపరేషన్ల భద్రతా నిర్వహణ విధానాలను పరిక్షించడం జరుగుతుంది. ఆపరేషనల్ ప్రాక్టీసెస్ స్థితి ద్వారా ఆపరేషన్ల సరళతను, పరిశ్రమలలో అనుసరించే పద్ధతులు, వాటి సమర్థతను పరిశీలించడం చ ఏస్తారు. అన్ని పరిరక్షణలు అంతర్జాతీయ ప్రమాణాలతో ఉంటాయి. ఈ ఆడిట్లు వివిధ విధానాలను పాటిస్తాయి. వాటిలో ఒక్కో సైట్ లో తనిఖీలు, డాక్యుమెంట్ సమీక్షలు, ఉద్యోగులతో ఇంటర్వ్యూ, భద్రతా డేటా విశ్లేషణ, శిక్షణ రికార్డుల పరిశీలన మొదలైన వాటిని పరిగణలోకి తీసుకుంటారు. ఈ ప్రత్యేక ఆడిట్లు సాధారణ సంవత్సర పర్యవేక్షణ ధోరణుల కన్నా మరింత ప్రగతిశీలంగా ఉంటాయి.

విమానాలు, విమానాశ్రయాలు మాత్రమే కాకుండా, మెంటెనెన్స్, రిపేర్, ఓవర్ హాల్ సేవలు, శిక్షణ అకాడమీలు, అత్యవసర స్పందన వ్యవస్థలు, సరఫరా వంటి విభాగాలన్నింటినీ సమగ్రంగా ఆడిట్ చేస్తాయి. ఈ ఆడిట్లు సాధారణంగా వార్షిక పర్యవేక్షణ లేదా ఆపరేషన్ తర్వాత సమీక్ష మాదిరిగా ఉంటాయి. కానీ కొన్ని ఘటనలు, ఉల్లంఘనలు లేదా ఎఅంక్ష (ఇంటర్నేషనల్ సివిల్ అవియేషన్ ఆర్గనైజేషన్) దృష్టిలోకి వచ్చిన అంశాల ఆధారంగా అనుకోని సమయంలో కూడా ఆడిట్‌లు నిర్వహించే అవకాశం ఉంది.

### అవినీతిలో కూరుకున్న
## పార్టీ బీఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

ఓటమి తప్పదు అని హెచ్చరించారు. ఈ నెల 29న జిల్లాలో అమిత్ షా పర్యటన చేయనున్నారని ఎంపి అర్వింద్ పేర్కొన్నారు. ఇక్కడి పసుపుబోర్డు కేంద్ర కార్యాలయాన్ని ఆయన ప్రారంభిస్తారని అన్నారు. సోమవారం నిజామాబాద్‌లో ఎంపీ ధర్మపురి అరవింద్ విలేకర్లతో మాట్లాడుతూ.. జూన్ 29వ తేదీన నిజామాబాద్ జిల్లాలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పర్యటించనున్నారని తెలిపారు. పసుపు బోర్డు కార్యాలయాన్ని ఆయన ప్రారంభించనున్నారని చెప్పారు. నిజామాబాద్ వేదికగా పసుపు బోర్డు ఏర్పాటుతో రైతులకు కొత్త శకం ప్రారంభమైందన్నారు. అలాగే దివంగత నేత డి. శ్రీనివాస్ విగ్రహావిష్కరణ చేయనున్నట్లు వివరించారు. అనంతరం స్థానిక పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో రైతు సమ్మేళనం పేరిట కార్యక్రమం నిర్వహిస్తామని ఎంపీ అరవింద్ పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఈ రెండు పార్టీలు కలిసి బీజేపీపై దుష్ప్రచారం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. కేసీఆర్ కుటుంబానికి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రక్షణ కవచంగా మారిందని ఆరోపించారు. 'కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రూపాయి నాణేనికి రెండు ముఖాల్లా ఉన్నాయి. కేసీఆర్ అవినీతిపై స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా అవినీతితో నిండి ఉందని, రూ. 38 వేల కోట్ల ప్రాజెక్టును రూ. 1.2 లక్షల కోట్లకు పెంచడం ద్వారా కేసీఆర్ భారీ మోసం చేశారని పేర్కొన్నారు. దీనివల్ల అధికారులు, రాజకీయ నాయకులు వందల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. అయినా కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేయకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా పట్టించుకోవడం లేదన్నారు. ఇకపోతే, కేసీఆర్ తనను తాను ఇంజనీర్, డాక్టర్ అంటూ ప్రాజెక్టును సమర్థించుకున్నా, విచారణకు వచ్చినప్పుడు కేబినెట్‌లో చర్చించి తీసుకున్న నిర్ణయం అని తప్పించుకోవడం చూస్తే బతకడానికి ప్రయత్నిస్తున్నట్టు అనిపిస్తుందని ఎద్దేవా చేశారు. 'రాహుల్ గాంధీ గతంలో కాళేశ్వరంపై సీబీఐ విచారణ డిమాండ్ చేశారు. ఇప్పుడు మాత్రం ఆ విషయాన్ని మర్చిపోయారు. ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలు అర్థం చేసుకుని, బీజేపీకి అధికారం అప్పగించేందుకు సిద్ధమవుతున్నారని ధర్మపురి అర్వింద్ అన్నారు.

## రైతుల సమక్షంలోనే సంబరాలు

(మొదటి పేజీ తరువాయి)

అండగా నిలుస్తుందని, తెలంగాణ రైతులను రాజులుగా చూడాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు.

రైతులవ్యవసాయ పనులకు తొలకరికి ముందుగానే రైతు భరోసాను తొమ్మిది రోజులలో రూ. 9 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాలో జమ చేయడం జరిగిందని స్పష్టం చేశారు. రైతుల సంతో షాలు పంచుకోవడం కోసం రైతు నేస్తం వేదిక ద్వారా మంగళవారం సెక్రటేరియట్ ముందుగల రాజీవ్ విగ్రహం ప్రాంగణంలో విజయోత్సవ సభ నిర్వహించనున్నట్లు, దేశంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ గారిఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా రైతులకు రూ.70 వేల కోట్లు రుణమాఫీ జరిగితే తెలంగాణలో ఇప్పుడు 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ కింద రూ.21 వేల కోట్లు చెల్లించటం జరిగిందని అన్నారు. ఇట్టి కార్యక్రమానికి అన్ని జిల్లాల నుండి రైతు భరోసా పొందిన లబ్ధిదారులు పాల్గొన నున్నారని, కార్యక్రమం ఏర్పాట్లు ఎక్కడ కూడా లోపాలు లేకుండా, రైతులు ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు పక్కాగా ఉండాలని మంత్రి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

విద్యుత్, త్రాగునీరు, షామియానాలు, సీటింగ్ కెపాసిటీ, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తో అధికారులకు కలిసి దిశా నిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రఘు నందన్ రావు, ప్రిన్సిపల్ సెక్రెటరీ అహమ్మద్ నదీమ్, హైదరాబాద్ కమిషనర్ పోలీస్ సివి ఆనంద్, అడిషనల్ డీజీ లా అండ్ ఆర్డర్స్ ఎంఎం భగవత్, ట్రాన్స్పోర్ట్ శాఖ కమిషనర్ సురేందర్ మోహన్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్‌వి కర్ణన్, ఐ అండ్ పి ఆర్ కమిషనర్ సిహెచ్ ప్రియాంక, ఉద్యాన శాఖ కమిషనర్ యాస్మిన్ భాష, SPDCL ఎండి ముష్రాఫ్ అలీ, వ్యవసాయ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

### ఉజ్జయిని మహంకాళి బోనాలకు
## సిఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి)

తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'చేతివృత్తులకు చేయూత' పేరిట రాష్ట్ర స్థాయి ప్రదర్శన జరగనుంది. ఈ నెల 25 నుంచి 29 వరకు ఐదు రోజులపాటు బీసీ చేతివృత్తుల కళాకారులు తయారు చేసిన వివిధ వస్తువుల ప్రదర్శన, అమ్మకం నిర్వహించనున్నామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం సమీపంలో గల ప్రదేశంలో ప్రతిష్ఠాత్మకంగా ఈ ఎగ్జిబిషన్ ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఈ ప్రదర్శనలో కుమ్మరులు తయారు చేసిన మట్టి పాత్రలు, గౌడన్నల నీరా స్టాల్, మేదరి వారు తయారు చేసిన వెదురు వస్తువులు, పూసల వారి సామగ్రి, పోచంపల్లి, గద్వాల, నారాయణపేట మొదలైన చేనేత ఉత్పత్తులు, ఇతర బీసీ వర్గాలు తయారు చేసిన కళాకృతులు, అనేక రకాల వస్తువులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఇవే కాకుండా నోరూరించే తెలంగాణ వంటకాలు, బెస్త సోదరులు వండిన సంప్రదాయ చేపల వంటకాలు, సేంద్రీయ ఉత్పత్తులు, ఇతర భోజన స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పొన్నం వివరించారు.






## దేశ సమైక్యతకు ముఖర్జీ త్యాగం ఆదర్శం

**-రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**


మైలర్‌దేవ్‌పల్లి 23జూన్ (వార్త వేదిక సూర్య): రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లోని సాయిబాబా నగర్‌లో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్‌ను పురస్కరించుకుని మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ దేశ సమైక్యత, సమగ్రత కోసం తన ప్రాణాలను త్యాగం చేశారని, 'ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిషాన్ నహీ చలేంగే' అనే నినాదంతో సమైక్య భారతదేశం కోసం పోరాడారని ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. తమ డివిజన్ పరిధిలోని ప్రగతి కాలనీలో, బూత్‌లలో తమ బూత్ సభ్యులతో కలిసి తప్పకుండా మొక్కలు నాటాలని ఆయన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలు, సిద్ధాంతాలను నెరవేర్చడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, రావుల భాస్కర్, రమణ గుప్త, మురళీధర్ రెడ్డి, బొమ్మరాజు నరసింహ, మధుసూదన్ రెడ్డి, గోపాల్ నాయక్, రాజు స్వామి, బబ్లు, శ్రీకాంత్ రెడ్డి, సి. హెచ్. ప్రభుదాస్, ఎన్ను శంకర్ రెడ్డి, మరియు ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన టీబీ ముక్త భారత్ శిబిరం

**టీబీ నిర్మూలనకు సామూహిక ముందడుగు: పాపారావు**

మైలర్‌దేవ్‌పల్లి,23జూన్ (వార్త వేదిక సూర్య): టీబీ (క్షయ) నివారణ కోసం ప్రధాని టీబీ ముక్త భారత్ అభినయ్ ప్రోగ్రాం భాగంగా, ఇంద్రనగర్ సబ్ సెంటర్ పరిధిలోని పాండు నగర్‌లో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 250 మంది వైద్యం పొందారు. ఈ శిబిరంలో ఆర్బిఎస్, హెచ్ఐవి/ఎయిడ్స్, క్షయ వంటి పరీక్షలతో పాటు ఎక్స్ రే సదుపాయం అందుబాటులో ఉంచారు.

ఈ సందర్బంగా అడిషనల్ డి ఎం & హెచ్ ఓ, క్షయ నివారణ అధికారి డా. పాపారావు మాట్లాడుతూ.. ఇప్పటికైనా ప్రజలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ చూపించి



నిరంతర వైద్య పరీక్షలు చేయించుకోవాలి. ప్రత్యేకించి, దగ్గు, బరువు తగ్గడం, తిన్నపుడు ఆకలి తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులని సంప్రదించాలని అన్నారు.

ఈ శిబిరంలో ఆరోగ్య సిబ్బంది, వాలంటీర్లు ప్రజలకు సమాచారం అందించి, క్షయ వ్యాధి పట్ల అపోహలు తొలగించే కార్యక్రమాలు నిర్వహించారు. టీబీ ముక్త భారత్ లక్ష్యాన్ని చేరుకోవడంలో ఇది ఒక ముఖ్యమైన అడుగు అని అన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ అరుణ, డాక్టర్ జాఫర్, ల్యాబ్ సూపర్వైజర్ రహీం, ల్యాబ్ టెక్నీషియన్ నరేష్, హెల్త్ విజిటర్ మధుబాబు, టీబీ అలర్ట్ ఇండియా మేనేజర్ హనుమంతరావు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కిరణ్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమం చేపట్టిన కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్

సికింద్రాబాద్, 23జూన్ (వార్త వేదిక సూర్య): సోమవారం బౌద్ధనగర్ డివిజన్ స్థానిక కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ ఆధ్వర్యంలో పార్సిగుట్ట శ్మశాన వాటిక దగ్గర స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. అనంతరం డివిజన్ పరిధిలో హైడ్రా రాజు తో



కలిసి పర్యటించారు.

అదేవిధంగా ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని పలువురు బిఆర్ఎస్ నేతలు ఆమెను మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందచేశారు. దీనికి ఆమె సానుకూలంగా స్పందించారని నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు,బిఆర్ఎస్ నేతలు రాజేష్, పాకసాయి, మానస, ఎఈ లావణ్య, డిఈ వెంకటేష్ జిహెచ్ఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏక్ దేశ్ మే దో విధాన్ నహీ చలేగా నినాదంతో సమైక్య భారత్ కోసం పోరాడిన ముఖర్జీకి శ్రద్ధాంజలి

మైలర్ దేవ్ పల్లి, 23జూన్ (వార్త వేదిక సూర్య): డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా మైలార్‌దేవపల్లి డివిజన్-2లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని పురస్కరించుకొని మైలార్‌దేవపల్లి డివిజన్-2 అధ్యక్షులు సూరెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం గణేష్ నగర్ బూత్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమైక్య భారతదేశం కోసం తమ ప్రాణాలను అర్పించిన డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీకి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మైలార్‌దేవపల్లి డివిజన్-2 అధ్యక్షులు సూరెడ్డి వినయ్ రెడ్డి మరియు వెంకట్ రమణ గుప్తా మాట్లాడుతూ డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ భారత రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వంలో మంత్రిగా ఉండి కూడా, విధానపరమైన విభేదాల కారణంగా తన పదవికి రాజీనామా చేశారని గుర్తు చేశారు. "ఏక్ దేశ్ మే దో నిశాన్, దో ప్రధాన్, దో విధాన్ నహీ చలేగా" (ఒకే దేశంలో రెండు జెండాలు, ఇద్దరు ప్రధానులు, రెండు రాజ్యాంగాలు ఉండవు) అనే నినాదంతో సమైక్య



భారతదేశం కోసం గట్టిగా వాదించారని తెలిపారు. ఆరెస్సెస్ సర్ సంఘ్ చాలక్ గురూజీ మార్గదర్శనంలో 1951 అక్టోబర్ 21న భారతీయ జనసంఘ్‌ను స్థాపించారని వారు వివరించారు. జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే ఆర్టికల్ 370కి ఆయన తీవ్ర వ్యతిరేకి అని, జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక జెండా ఉండాలన్న ఫరూక్ అబ్దుల్లా నిర్ణయాన్ని ఆయన గట్టిగా ఖండించారని చెప్పారు. ఆర్టికల్ 370కి వ్యతిరేకంగా జమ్మూ కాశ్మీర్‌లో నిరాహారదీక్ష చేపట్టారని, అనుమతి లేకుండా జమ్మూ కాశ్మీర్‌లో ప్రవేశించారనే కారణంతో 1953 మే 11న ఆయన్ను అరెస్టు చేశారని, అనంతరం 1953 జూన్ 23న ఆయన అనుమానాస్పదంగా మరణించారని వారు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చేడం వెంకటరమణ గుప్తా, మాజీ ఎంపీటీసీ నర్సిరెడ్డి, గూడూరి ఆంజనేయులు, బల్ల శ్రీనివాస్ యాదవ్, స్టేట్ ఐటీ సెల్ కోర్ మెంబర్ భేరి రామ్ ప్రసాద్ గౌడ్, గుడుపల్లి శేఖర్ గుప్తా, ఓం సింగ్, రామారావు, చంద్ర షేకర్, సాయికిరణ్ గుప్తా, హరీష్ గుప్తా, అఖిల్ గుప్తా, కొండ శ్రవణ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవ, ఫిట్‌నెస్, అంతర్జాతీయ గుర్తింపు

# రాకేష్ ఆర్నె జీవితం యువతకు మార్గదర్శకం

**తెలంగాణ యువకుడి పేరు గ్లోబల్ వేదికపై మిస్టర్ ఇండియా విజేత - సేవా మార్గం నుంచి ప్రపంచ వేదికకు రాకేష్ జీవితం స్ఫూర్తిదాయకం**

మైలర్‌దేవ్‌పల్లి, 23జూన్ (వార్త వేదిక సూర్య): మహబూబ్ నగర్ జిల్లా నవపేట్ మండలం ధర్పల్లి గ్రామానికి చెందిన నవపేట్ మండలం ధర్పల్లి గ్రామానికి చెందిన రాకేష్ ఆర్నె (28) తన సామాజిక సేవా ప్రస్థానంతో అంతర్జాతీయ గుర్తింపు పొందారు. నిరుపేద కుటుంబంలో జన్మించి, ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ ఎదిగిన రాకేష్ జీవితం పలు మార్గాల్లో యువతకు ఆదర్శంగా నిలుస్తోంది.

సరస్వతి-యాదయ్య దంపతులకు నాలుగవ సంతానంగా జన్మించిన రాకేష్ బాల్యంలోనే జీవన పోరాటానికి అంకితమయ్యారు. చిన్ననాటి నుంచే సమాజంలో మార్పు కోసం తపనతో ఉన్న ఆయన, సేవా మార్గాన్ని ఎంచుకొని దానిలోనే తన జీవితాన్ని తీర్చిదిద్దుకున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌కు సమీపంలో బాబుల్ రెడ్డి నగర్‌లో నివసిస్తూ, 'రక్షా ఫౌండేషన్' అనే సంస్థ ద్వారా విద్యా సహాయం, ఆరోగ్య శిబిరాలు, మహిళా సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ వంటి అనేక రంగాల్లో సేవలు అందిస్తున్నారు.

ఈ సేవా కార్యకలాపాలను గుర్తించిన ఐక్యరాజ్య సమితి (యూ ఎన్), రాకేష్‌ను మలేషియాలో జరిగే అంతర్జాతీయ సమ్మేళనానికి




ప్రత్యేకంగా ఆహ్వానించింది. అక్కడ భారత్ తరపున ప్రసంగించిన ఏకైక ప్రతినిధిగా రాకేష్ నిలవడం తెలంగాణకే కాదు, దేశానికే గర్వకారణం. ఇంతకుమించి, రాకేష్ ఆరోగ్య పరిరక్షణను గౌరవంగా భావిస్తూ, ఇటీవల గోవా వేదికగా జరిగిన "మిస్టర్ ఇండియా"



పోటీలోనూ విజయం సాధించడం మరో విశేషం. కేవలం సేవలకే పరిమితం కాకుండా, వ్యక్తిత్వ వికాసానికి ప్రాధాన్యత ఇస్తూ రాకేష్ ఇతర యువతకు స్ఫూర్తిదాయకంగా మారారు. ఒక్క వ్యక్తి మారితే సమాజమే మారుతుంది" అనే నినాదంతో రాకేష్ సాగిస్తున్న సేవా ప్రస్థానం మరెన్నో మందికి ఆదర్శంగా నిలుస్తోంది.

# నూతన పెన్షన్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

తొర్రూర్, 23జూన్ (వార్త వేదిక సూర్య): భారతపార్లమెంట్లో ఇటీవల దేశంలోని పెన్షనర్లకు తీవ్ర నష్టం కలిగించే విధంగా రూపొందించిన నూతన పెన్షన్ చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తొర్రూర్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం మహబూబాద్ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పెన్షన్లు పొందుతున్న పెన్షనర్లకు తీవ్ర అన్యాయం జరిగే విధంగా నూతనంగా ప్రభుత్వం రూపొందించిన చట్టాన్ని తక్షణమే ఉప సంహరించు కోవాలని పెన్షనర్ల సంఘం మహబూబాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు మైస నాగయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వలబోజు సోమయ్య నేతృత్వంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తొర్రూర్ మండల శాఖ అధ్యక్షుడు ఇట్టే సోమారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మన్నూరు కోటయ్య, ప్రధాన కార్యదర్శి ఎం డి యాకూబ్,




కోశాధికారి చెన్నోజు విజయ్ కుమార్ తదితరుల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. పార్లమెంట్లో నూతనంగా ఆమోదించిన ఈ చట్టం వల్ల దేశవ్యాప్తంగా పెన్షనర్లకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా రూపొందించిన ఈ చట్టాన్ని ఉపసంహరించుకునేంతవరకు ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పెన్షన్ల సంఘాలన్నీ సంఘటితంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ మేరకు దేశవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ల ద్వారా ప్రధానమంత్రి కార్యాలయానికి తమ డిమాండ్లను చేరవేసినందుకు గాను ఉద్యమ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం తొర్రూర్ మండల శాఖ నాయకులు ఇట్టే సోమారెడ్డి మన్నూరు కోటయ్య , ఎండి యాకూబ్, చెన్నోజు విజయ్ కుమార్, కాల్సాని శ్రీనివాస్ రెడ్డి హనుమన్ల కృష్ణారెడ్డి, కాల్సాని మాసిరెడ్డి, దీకొండ వీరభద్రం, మంద సోమిరెడ్డి, కోమల్ల కిషన్ రావు, బోడ బాలాజీ, సత్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**- జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి**

వలిగొండ, జూన్ 23 (వార్తా వేదిక సూర్య): పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని అరూర్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల స్థలాలలో ఆయన కొబ్బరి కాయ కొట్టిభూమి పూజ చేశారు. అనంతరం మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర నరసింహ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ సుక్క ముత్యాలు, బందారు మహిపాల్ రెడ్డి, కొడితాల కర్ణాకర్, సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల బాలరాజు, పోలపాక నరసింహ, దామర అంజయ్య, మాజీ సర్పంచ్ చెమ్మయ్య, జినుకల మల్లేష్, ఆకుల మత్యగిరి, మద్రి ముత్యాలు, పాల సంఘం డైరెక్టర్ బుర్ర శ్రీశైలం, రెబ్బాస్ సత్తయ్య, రెబ్బాస్ నరేష్, జినుకల నాగరాజు, ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు బడుగుల రాజు, పోలేపాక సునీల్, కొప్పుల మదు,



జోల సిద్దయ్య, బోగారం ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక విమర్శలు

- **కాంగ్రెస్ పార్టీకి కంచుకోట మాన్ సాన్ పల్లి**
- **ఎంపీ రంజిత్ రెడ్డి కోసమే కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన రాఘవేందర్ రెడ్డి**
- **స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్త ఏంటో చూపిస్తాం**
- **కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలోకి ఒకరు కూడా వెళ్లలే**
- **మాన్సాన్‌పల్లిలో కాంగ్రెస్ పార్టీ ఎంత గట్టిగా ఉందో సబితమ్మకు తెలుసు**
- **తన అవసరం తీరగానే తిరిగి సొంతగూటికి చేరిన రాఘవేందర్ రెడ్డి**
- **ఒక రాఘవేందర్ రెడ్డి పొతే కాంగ్రెస్ పార్టీకి వచ్చిన నష్టం ఏమీ లేదు**
- **మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు వి మల్లేష్ యాదవ్ మర్యాద మురళీధర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు ఏర్పుల శ్రీశైలం**

మహేశ్వరం, 23జూన్ (వార్త వేదిక సూర్య): మహేశ్వరం మండలంలో కాంగ్రెస్ పార్టీకి మాన్సాన్ పల్లి కంచుకోట అని ఒక రాఘవేందర్ రెడ్డి, పొతే కాంగ్రెస్ పార్టీకి వచ్చిన నష్టం ఏమీ లేదని మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు వి మల్లేష్ యాదవ్,

మర్యాద మురళీధర్ రెడ్డి, అన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మర్యాద రాఘవేందర్ రెడ్డి ఎంపీ రంజిత్ రెడ్డి, కోసమే కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి తన అవసరం తీరిపోగానే తిరిగి బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లిపోయారని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఒకరు కూడా



బిఆర్ఎస్ పార్టీలో చేరలేదని వారంతా గతంలో బిఆర్ఎస్ నాయకులు అని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా ఏంటో నిరూపిస్తామని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తుందని అన్నారు.మన్సాన్పల్లి కాంగ్రెస్ పార్టీకి అడ్డా మనసాన్పల్లి గ్రామపంచాయతీలో ఆదివారం జరిగిన టిఆర్ఎస్ పార్టీ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నుంచి భారీ ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు టిఆర్ఎస్ లో చేరినట్లు ప్రకటి ప్రకటించుకోవడం సిగ్గుచేటు అని టిఆర్ఎస్ నాయకులు స్థానిక శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, పై విమర్శలు గుప్పించారు. మాన్సాన్ పల్లి గ్రామపంచాయతీ మహేశ్వరం మండలంలోని గత 25, 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉందన్న విషయాన్ని గతంలో మాజీ మంత్రి స్థానిక శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, ప్రశంసించిన విషయాన్ని టిఆర్ఎస్ నాయకులు గుర్తుంచుకోవాలని అన్నారు.సబితా ఇంద్రారెడ్డి, ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన కాంగ్రెస్ పార్టీ నుంచి ఒకరిని కూడా టిఆర్ఎస్ లో చేరారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక వారికి మతి భ్రమించి ఏం మాట్లాడాలో తెలియక మాట్లాడుతున్నారని అన్నారు.వారికి దమ్ముంటే స్థానిక ఎన్నికలు గెలిచి చూపించాలని సవాల్ విసిరారు.

రాఘవేందర్ రెడ్డి టిఆర్ఎస్ లో ఉన్నప్పుడు గ్రామానికి ఏమి అభివృద్ధి చేశారో నిరూపించుకోవాలన్నారు. తన స్వార్థం కోసమే కాంగ్రెస్లో చేరి తన అవసరాలు తీరాక బిఆర్ఎస్ లో చేరారని ఇలాంటి నాయకులు కాంగ్రెస్ పార్టీకి అవసరం లేదన్నారు.

ఈ కార్యక్రమం లో పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు వి, మల్లేష్ యాదవ్,మర్యాద మురళీధర్ రెడ్డి,పబ్బ రాఘవేందర్ గౌడ్, ఏర్పుల శ్రీశైలం,మాజీ సర్పంచ్ కంది రమేష్, పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ నరసింహ యాదవ్, మత్తుల రఘుపతి ,తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY


# సిపిఎం గెలుపు కోసం పార్టీ శ్రేణులు పనిచేయాలి

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నాగయ్య**

**రామన్నపేట, జూన్ 23 (వార్తా వేదిక సూర్య):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో గెలిస్తేనే గ్రామాలు ఆదర్శవంతంగా అభివృద్ధిలో ముందుకు పోతాయని గెలుపే లక్ష్యంగా సిపిఎం శ్రేణులు కృషి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.నాగయ్య పిలుపునిచ్చారు. స్థానిక ఎం.జి ఫంక్షన్ హాల్ లో సిపిఎం మండల రాజకీయ శిక్షణ తరగతులు రెండో రోజు సోమవారం ఉత్సాహపూరితంగా జరిగాయి.రాజకీయ శిక్షణా తరగతులకు ముఖ్య వక్తగా హాజరై మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా ముందుండి నిస్వార్థంగా పనిచేసే సిపిఎం అభ్యర్థులను ప్రజలు ఆదరించి స్థానిక సంస్థల ఎన్నికల్లో రామన్నపేట మండలంలో అధిక గ్రామాల్లో గెలిపించి విజయ దంకా మోగించాలన్నారు. నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ ప్రభుత్వం అవలంబించే ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టి పోరాటం చేస్తుందన్నారు. “ఊర్లో పెళ్ళికి కుక్కల హడావిడి” అన్నచందంగా ఐదు సంవత్సరాల పాటు పట్టణాల్లో, ఇతర వ్యాపార వ్యాపకాల్లో ఉండి ఎన్నికల రాగానే డబ్బులు,మద్యం వెదజల్లుతూ గ్రామ ప్రజలను మాయ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. అలాంటివారిని గెలిపిస్తే కాంట్రాక్టులు, కమిషన్లతో గ్రామాన్ని దోచుకు తింటారు. ప్రజల పక్షాన ప్రశ్నించే ప్రజా నాయకులను కమ్యూనిస్టులను ఆదరించాలని పిలుపునిచ్చారు. సిపిఎం కార్యకర్తలు గ్రామాల్లో స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో సత్తాచాటెందుకు




క్షేత్రస్థాయిలో పనిచేయాలని అన్నారు.

**రామన్నపేట మండలంలో ప్రజా సమస్యలు పరిష్కరించాలి సిపిఎం జిల్లా కార్యదర్శి వరకు సభ్యుడు జల్లల పెంటయ్య**

మండలంలో అర్హులైన పేదలందరికీ రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య అన్నారు.రామన్నపేట మండలంలో గత కాలం నుండి అనేక సమస్యలు పేరుకుపోయాయని వాటి పరిష్కారంకోసం ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకలుగా మార్చి నూతన భవనం నిర్మించాలని, దశాబ్దాలుగా పూర్తి కానీ ధర్మారెడ్డి పల్లి, పిలాయిపల్లి కాల్వలు పూర్తి కాక రైతాంగం ఇబ్బంది పడుతుంది.గ్రామాల్లోకి లింకు రోడ్లు దెబ్బతిని ప్రయానాలు నరక కూపాలుగా మారాయని అన్నారు. గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడవకపోవడంతొ విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు కావున వెంటనే నడపాలని అన్నారు. మండల వ్యాపిత సమస్యలు పరిష్కరించాకుంటే రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్, బల్గురి అంజయ్య,మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరెళ్ళ నర్సింహా చారి, బోయిని ఆనంద్, కందుల హనుమంతు,కల్లూరి నగేష్, జంపాల అండాలు,మండల కమిటీ సభ్యులు గన్నెబోయిన విజయభాస్కర్, గొరిగే సోములు, బావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్,ఎండీ రషీద్,బోడిగే రజిత,



వేముల సైదులు, మేడి గణేష్, ఆవనగంటి నగేష్,శాఖ కార్యదర్శులు మునికుంట్ల లెనిన్, అంబటి మల్లారెడ్డి, గోగు లింగస్వామి, పులి బిక్షం, తాళ్లపల్లి జితేందర్, శానాగొండ వెంకటేశ్వర్లు, గుండాల ప్రసాద్,కొమ్ము అంజమ్మ, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివ కుమార్, యువజన సంఘం నాయకులు మెట్టు శ్రవణ్ కుమార్, శానగొండ వెంకటేశ్వర్లు, పుట్టల ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే చర్యలు

**చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి**

**భూదాన్ పోచంపల్లి, జూన్ 23 (వార్తా వేదిక సూర్య):** ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం భూదాన్ పోచంపల్లి మండలం జలాల్ పూర్ గ్రామం పరిధిలోని 80 సర్వే నెంబర్లలో ని భూమిలో నిరుపేదలు గ్రామస్తులు గుడిసెలు వేశారు . ఈ విషయం తెలుసుకున్న ఆర్డీఓ సంఘటన ప్రదేశానికి చేరుకొని బాధితులతో మాట్లాడారు. ప్రభుత్వం సర్టిఫికెట్ ఇస్తే లీగల్ అవుతుందని, లేకుంటే భూమిని ఆక్రమిస్తే చట్టరీత్యా శిక్షార్హుల వుతారని అన్నారు. గ్రామంలో అర్హులైన పేదలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ అధికారులకు దరఖాస్తు చేసుకుంటే జిల్లా కలెక్టర్ కు పంపించి వారి ఆదేశాల మేరకు సర్వే చేసి అర్హులైన పేదలను గుర్తించి ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరుగు తుందని తెలిపారు. ఏదైనా ప్రభుత్వ నిబంధన మేరకు చేసు కోవాలని సూచించారు. ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేయడం పొరపాటు అని, వెంటనే తొలగించాలని సూచించారు.

మా గ్రామానికి చెందిన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, భూమిలేని పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చేంతవరకు గుడిసెలు తొలగించే ది లేదని బాధితులు డిమాండ్ చేశారు , మా గ్రామానికి చెందిన భూమిలో వేరే వ్యక్తులకు కేటాయిస్తున్నారని, అధికారులకు పలుసార్లు దరఖాస్తు చేసుకున్నామని నేటికీ ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని రెవెన్యూ అధికారులు చెప్పిన గుడిసెలు తీసేది లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 25న తాసిల్దార్ కార్యాలయం వద్దకు వచ్చి అర్హులైన పేదలందరు అధికారులకు దరఖాస్తులు సమర్పిస్తామని తెలిపారు. జలాల్ పూర్ చెరువులో పడి యువకులు చనిపోయిన నేటికి రక్షణ చర్యలు చేపట్టలేదని, ప్రజా ప్రతినిధులు అధికారులు మాపై నిర్లక్ష్యం వహిస్తున్నారని, పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని బాధితులు కోరారు.

ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ పి. శ్రీనివాసరెడ్డి , ఎంపీడీవో రాపర్తి భాస్కర్ గౌడ్, ఎంపీఓ మజీద్ , ఎం ఆర్ ఐ గుత్తా వెంకట్



రెడ్డి, స్థానిక ఎస్సై కంచర్ల భాస్కర్ రెడ్డి, నాయకులు గోరంటి ప్రదీప్ రెడ్డి, పాలకూర ఆగయ్య ,ప్రసాదం విష్ణు, కోట రామచంద్రారెడ్డి , మంచాల మధు, బైరు బాలరాజు, గుండ్ల భాస్కర్, పర్వతం రంగయ్య, శాపాక స్వామి, బైరు శివాజీ , గుండ్ల శ్రీరాములు, గుండ్ల మహేష్, పరమేష్ , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు .

# పేదలకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి. నాగయ్య**

**భూదాన్ పోచంపల్లి, జూన్ 23 (వార్తా వేదిక సూర్య):** ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న 150 మంది పేదలకు తక్షణం పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం భూధాన్ పోచంపల్లి మండలం జలాల్ పూర్ గ్రామంలో సర్వే నెంబరు 80 లో గుడిసెలు వేసుకున్న పేదలకు ఆయన మద్దతు ప్రకటించారు. సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది ఇల్లు ఇళ్ల స్థలాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ మిగులు భూములు 10 లక్షలకు ఎకరాలకు పైగా ఉన్నదని, రాష్ట్రవ్యాప్తంగా ఇల్లు లేని వారందరికీ ఇంటి స్థలము, సాగు భూమికి రెండు ఎకరాలు



చొప్పున చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేదలందరికీ పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలని అన్నారు. కార్పొరేట్ శక్తులకు బడా పెట్టుబడిదారులకు వందలాది ఎకరాలలో భవనాలు ఉంటున్నాయని పేదోడికి మాత్రం పూరి గుడిసె కూడా లేదని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం జలాల్ పూర్ గ్రామం తో పాటు రాష్ట్రవ్యాప్తంగా గుడిసెలు వేసుకుని నివసిస్తున్న ప్రతి ఒక్కరికి పట్టా సర్టిఫికెట్లు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఇవ్వాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ . సిపిఎం డివిజన్ మాజీ కార్యదర్శి గూడూరు అంజిరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ప్రసాదం విష్ణు, బి.ఆర్.ఎస్ నాయకుడు గోరంటి ప్రదీప్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పాలకుర్ల ఆగయ్య, బైరు బాల రాజు, భాస్కర్, కృష్ణ, నరసింహ, పరమేష్, బాలయ్య, రంగయ్య, బాలరాజు, నరసింహ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ సేవలు చిరస్మరణీయం..

**మోత్కూరు, జూన్ 23 (వార్తా వేదిక సూర్య):** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి శ్యాం ప్రసాద్ ముఖర్జీ సేవలు చిరస్మరణీయమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, రైల్వే బోర్డు మాజీ సభ్యులు కొణతం నాగార్జున రెడ్డి ,జిల్లా మాజీ అధికార ప్రతినిధి గౌరు శ్రీనివాస్ గుప్తా “లు అన్నారు. సోమవారం నాడు జన్ సంఘ్ పార్టీ వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా మోత్కూరులో బా.జ.పా.పట్టణ శాఖ ఆధ్వర్యంలో సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పర్యావరణాన్ని కాపాడటానికి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఒకే దేశం ,ఒకే జెండా ,ఒకే రాజ్యాంగం ఉండాలని పోరాడిన మహనీయులు 1951 అక్టోబర్ 21న జన సంఘ పార్టీని స్థాపించి బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన మహనీయులు ఆయన ఆశయల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయవల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో .పట్టణ అధ్యక్షులు చాడ మంజుల, మాజీ పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య, పట్టణ నాయకులు సజ్జనం మనోహర్, చేకూరి మల్లేశం, పట్టణ ప్రధాన కార్యదర్శులు జినుకల దశరథ, సత్యనారాయణ, ఉపాధ్యక్షులు మరాటి విజయలక్ష్మి



,పట్టణ కార్యదర్శి తీగల శ్రీధర్ గౌడ్, గొడుగు చంద్రమౌళి, స్థానిక బిరుదు శ్రీను, టంగుటూరి వెంకన్న , వెలిగొండ మత్స్య గిరి మధు, బద్దం మహేందర్ రెడ్డి శ్రీను, పురుగుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- మండల విద్యాధికారి నాగవర్ధన్ రెడ్డి**

**భువనగిరి, జూన్ 23 (వార్తా వేదిక సూర్య):** దాతలు సహృదయంతో అందించే సాయాన్ని, విద్యార్థులు సద్విని యోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని భువనగిరి మండల విద్యాధికారి నాగవర్ధన్ రెడ్డి కోరారు. సోమవారం భువనగిరి మండలం యర్రంబెల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యా ర్థులకు, హైదరాబాద్ వైశ్య భవన్ వారి సహకారంతో అందించిన నోట్ బుక్స్, బ్యాగులను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు – మన బడి, బడిబాట కార్యక్రమంలో దాతలు, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన అన్నారు. హైదరాబాద్ వైశ్య భవన్ ట్రస్ట్ సభ్యులు ఎస్. రామేశ్వరం, బలరాం, కార్యదర్శి రవీంద్రనాథ్ గుప్తా, డిస్ట్రిక్ట్ అకాడమిక్ కో–



ఆర్డినేటర్ శ్రీహరి అయ్యంగార్ విద్యార్థులకు నోట్ బుక్స్,టై, బెల్ట్, బ్యాగులను, ప్లేట్ మరియు గ్లాసులు విద్యార్థులకు అందజేశారు. అలాగే ప్రాథమిక పాఠశాలలో వంటగది నిర్మాణం కోసం దాత రిటైర్డ్ ప్రొఫెసర్ సోలిపురం మధుసూదన్ రెడ్డి, పాఠశాలకు సౌండ్ సిస్టం ను గ్రామానికి చెందిన గొర్ల వైకుంఠం లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి హేమలత, పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కలకొండ సరిత, ప్రధానోపాధ్యాయులు వి. శ్రీనివాసులు, పాఠశాల ఉపాధ్యాయులు రాజు, వరలక్ష్మి,రజిత, అంగన్వాడీ టీచర్ శైలజ, ఆశావర్కర్ జ్యోతి, గ్రామ మాజీ సర్పంచ్ యశోద, గ్రామస్తులు, గొర్ల వైకుంఠం, మోహన్ రెడ్డి, నాళ్ళ చంద్రం, తదితరులు పాల్గొన్నారు.






# ఆర్థిక సాయం అందజేత

**వలిగొండ, జూన్ 23 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని వెలువర్తి గ్రామానికి చెందిన ఎడవెల్లి కిష్టయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో ఇబ్బందులు పడుతూ మృతి చెందగా మృతుడి దశదినకర్మ రోజు ఏజేఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన 5 వేల రూపాయలను బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నానమాల ఉప్పలయ్య, చెవ్వ వెంకటేశం, బూడిద పాపయ్య, మల్లం నరేష్, నాగేల్లి యాదగిరి, బూడిద నరసింహ, బూడిద సుఖేందర్, ఎడవెల్లి నరేష్, ఎడవెల్లి రమేష్, ఏజేఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం బాదితుణ్ణి ఆర్థికంగా ఆదుకోవాలి

**వలిగొండ, జూన్ 23 (వార్తా వేదిక సూర్య):**



మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయ గోదాములో పనిచేస్తున్న హమాలీ కార్మికుడు మొగిలిపాక కిష్టయ్య ప్రమాద వశాత్తు గోనెసంచుల లారినుండి దిగుమతి చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు లారీపై నుండి కింద పడి తీవ్ర గాయాలు అయ్యాయి. బాధితుడు హైదరాబాద్ లోబో ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. చికిత్సకు లక్షల్లో ఖర్చు అవుతుంది. మార్కెట్ ఛైర్మెన్, ప్రభుత్వ అధికారులు స్పందించి ప్రాణాపాయ స్థితిలో ఉన్న మొగిలిపాక కిష్టయ్య ను ఆర్థిక పరంగా ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు కోరారు.

# విద్యార్థులకు బ్యాగులు నోటుపుస్తకాలు పంపిణి

**వలిగొండ, జూన్ 23 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని చిత్తాపురం గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలోని 25 మంది విద్యార్థులకు ఆ పాఠశాల



ప్రధానోపాధ్యాయులు పసల విజయానంద్ సౌజన్యంతో విద్యార్థులకు బ్యాగులు, నోటుపుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు ఎంఈఓ భాస్కర్ చేతుల మీదుగా సోమవారం పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి, విజయ, పరమేష్, వెంకటరమణ, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న మున్సిపాలిటీలో 100రోజుల ప్రణాళిక కార్యక్రమం

**మోత్కూరు, జూన్ 23 (వార్తా వేదిక సూర్య):** తడి , పొడి, హానికరమైన చెత్త ను వేర్వేరు చేసి పురపాలక సిబ్బందికి అందించాలని మున్సిపల్ కమీషనర్ కే సతీష్ కుమార్ అన్నారు. సోమవారం నాడు మున్సిపాలిటీ




పరిధిలోని 1వార్డు వార్డులో ప్రజలకు కల్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్వైజర్ వీరస్వామి, వార్డు ఆఫీసర్, ఆర్. పి. లు పారిశుద్ధ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

**మోత్కూరు, జూన్ 23 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు పోలీస్ స్టేషన్ నూతన బాధ్యత స్వీకరించిన సిఐ వెంకటేశ్వర్లు లకు పట్టణ కాంగ్రెస్ నాయకులు సోమవారం నాడు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు



గుండగోని రామచంద్రు గౌడ్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు పోలినేని స్వామి రాయుడు, మన్నే మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# షాహిద్ చాడ శ్రీధర్ రెడ్డి ఆశయం సాధన కోసం పని చేయాలి

## - బిజెపి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్



**మోటకొండూరు,జూన్ 23(వార్త వేదిక సూర్య):** భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో మోటకొండూర్ మండలం, ముత్తి రెడ్డి గూడెం గ్రామంలోని బూత్ అధ్యక్షులు గుర్రాల కుమార్ మరియు ఆడెపు వెంకన్న అధ్యక్షతన షాహిద్ చాడ శ్రీధర్ రెడ్డి 31 వ వర్ధంతి సందర్భంగా స్తూపం వద్ద పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూర్ అశోక్ గౌడ్ మాట్లాడుతూ షాహిద్ చాడ శ్రీధర్ రెడ్డి తన ఇంటర్మీడియట్ చదువుతూన సమయంలో ఎబివిపిలో క్రియాశీలకమైన పాత్ర పోషిస్తూ స్థానిక సమస్యలపై నిరంతరం పోరాడుతూ అనేకమంది విద్యార్థులను యువకులను జాతీయవంతులుగా మారుస్తూ క్రాస్ సంస్థ చేస్తున్నటువంటి అన్యాయాలను బయటపెట్టి, మతమార్పిడులు అరికట్టి నక్సలైట్లు మేము చంపుతామని లేఖ రాసిన అబ్బాయి పడకుండా జాతీయ వాళ్ళ సిద్ధాంతం కోసం అనేక పోరాటాలు చేసిన ఘనుడు చాడ శ్రీధర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి లాంటి ఎంతో మంది జాతీయ వాదాలను ఈ నరరూప రాక్షసి నక్సలైట్లు కాల్చి చంపినప్పటికీ ఈరోజుకి జాతీయవాదం విలువ విరుస్తూనే ఉంది కమ్యూనిస్టు కుక్కల్లారా మీ ఆగడాలు ఇక జరగవు జరగనివ్వము అని ఆయన అన్నారు, స్థానికులతో మాట్లాడుతున్నప్పుడు శ్రీధర్ రెడ్డిని చంపుతామని నక్సలైట్లు లేక పంపినప్పుడు గద్దర్ వంటి కమ్యూనిస్టు వాదనను ఆ గ్రామ పెద్దలు కలిసి అతని చంపొద్దు అంటూ మొరపెట్టుకున్నప్పటికీ వరుణ్‌రావు రిటర్న్ లెటర్ రాసిచ్చారు కానీ అప్పుడు గద్దర్ నేను అంటూ ఇలాంటి జాతీయ పెట్టుకున్న చరిత్ర గద్దర్ ది అలాంటి గద్దర్ పేరుతో ఈరోజు అవార్డులు పంచడం సిగ్గుచేటు అయిన విషయం కాంగ్రెస్ ప్రభుత్వం నచ్చని దాన్ని ప్రోత్సహిస్తుంది వెంటనే గద్దర్ అవార్డు అనేది తీసివేయాలని బిజెపి తరఫున డిమాండ్ చేస్తున్నాం దేశం కోసం ధర్మం కోసం ప్రాణాలర్పించిన అనేకమంది వీరులు జాతికి అంకితం అయారు అలాంటి వాళ్ళ పేర్లు పెడితే సంతోషిస్తామని ఆయన అన్నారు, ఈ ప్రాంతం ప్రజలు చాడ శ్రీధర్ రెడ్డి సాధన కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, బిజెపి సీనియర్ నాయకులు బొట్టు కిష్టయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు జోరుక ఎల్లేష్ ముదిరాజ్, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్, పల్ల జితేందర్ రెడ్డి, పైళ్ల వెంకట్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, మంగు నరసింహారావు, గుత్తా నిశాంత్ రెడ్డి,ఆకుతోట రామకృష్ణ, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు..

# 25న అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి తరలిరావాలి



**మోత్కూరు, జూన్ 23 (వార్తా వేదిక సూర్య):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఈనెల 25న అడ్డగూడూరు మండలం చౌళ్ల రామారం గ్రామంలో ఆవిష్కరించేందుకు పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ విచ్చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కూరెళ్ళ శ్రీరాములు తెలిపారు. సోమవారం నాడు ఇందుకు సంబంధించిన వాల్ పోస్టర్లను స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగ రచించిన గొప్ప మేధావి భారత ప్రజలకు ఓటు హక్కు ఓటుకు కల్పించిన దార్శానికుడని అని పేర్కొన్నారు. భారత కీర్తిని ప్రపంచ దేశాలకు నివ్వెరపోయేలా ఉన్నత శిఖరాలకు నిలబెట్టిన బహుజన వాది అంబేద్కర్ విగ్రహ మహోత్సవానికి అంబేద్కర్ వాదులు సబ్బండ వర్గాలు ఎమ్మార్పీఎస్ శ్రేణులు అధిక సంఖ్య పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ కార్యదర్శి పల్లె బిక్షం మాదిగ, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు మెంట నగేష్, స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు కూరెళ్ళ రాములు, కూరెళ్ల ఫక్కీరు, వస్తుప్పుల కృష్ణ, కూరెళ్ల యాదగిరి, నర్సింహ్మా, కూరెళ్ల శేఖర్, శ్రీను రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు మూఢ నమ్మకాలను నమ్మొద్దు: పెద్దకొత్తపల్లి ఎస్సై సతీష్

- మూడ నమ్మకాల నిర్మూలన సంఘం ఆధ్వర్యంలో ముస్టిపల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమం
- ప్రజలకు అవగాహన కల్పించిన ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్ఐ సతీష్
- ఆకట్టుకున్న ఎమ్ ఎన్ ఎస్ యూత్ ప్రెసిడెంట్ బైరి అచ్యుత్ రాజు మ్యాజిక్ ప్రదర్శన, ప్రసంగం
- ఎమ్ ఎన్ ఎస్ నాగర్ కర్నూల్ జిల్లా టీం ని అభినందించిన ఎస్సై సతీష్




**నాగర్ కర్నూల్,జూన్ 23(వార్త వేదిక సూర్య):** మూఢనమ్మకాల నిర్మూలన సంఘం ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం ముష్టిపల్లి గ్రామంలో ప్రజలకు మూఢనమ్మకాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పెద్దకొత్తపల్లి ఎస్సై సతీష్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన చేతబడి అనే సంఘటనకి ప్రజలు ఎలాంటి భయాందోళనకి గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు.సైన్సు ఇంత అభివృద్ధి చెందుతుంటే ప్రజలు మూడ నమ్మకాలను విడనాడాలని అన్నారు. ఇంత మంచి కార్యక్రమం నిర్వహించి ప్రజలకు చైతన్యం కలిగించిన ఎమ్ ఎన్ ఎస్ జిల్లా టీంనీ అభినందించారు. అనతరం ఎమ్ ఎన్ ఎస్ యూత్ ప్రెసిడెంట్ బైరి అచ్యుత్ రాజు తన మ్యాజిక్ ప్రదర్శనతో గ్రామ ప్రజలు అందరిని ఆకట్టుకొని ఆలోచింపజేశారు. తన ప్రసంగంతో గ్రామ ప్రజల్లో మార్పు తీసుకువచ్చే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పొలమూరు రాజు, జిల్లా యూత్ ప్రెసిడెంట్ దాదిమల్ల శ్రీకాంత్ ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చక్కర్ల నీలకంఠం, సంయుక్త కార్యదర్శి కటికం రమేష్ గౌడ్ , సంకి రాములు , శేఖర్, టీచర్ నరసింహా,సంఘం నాయకులు ,సభ్యులు , గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అంధకారంలో వైకుంఠధామం..
# కనీస వసతులకు కరువు

**వీధిలైట్లు లేక అంత్యక్రియలలో అవస్థలు పడుతున్న మోత్కూరు మున్సిపాలిటీ ప్రజలు...**



**మోత్కూరు, జూన్ 23(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో రూపాయలు కోటి వ్యయంతో నిర్మించిన వైకుంఠ ధామం స్థానికులకు ఏమాత్రం ఉపయోగపడటం లేదు. లక్షలు వెంచించి, వైకుంఠధామం నిర్మించిన ఈ వైకుంఠ దామానికి కనీస వసతులు లేకపోవడంతో పట్టణ ప్రజలలో త్రీవ అసంతృప్తి నెలకొంది. ఇక్కడ కనీస వసతులు లేక అంధకారంలో అలుముకున్న పరిస్థితి సోమవారం మోత్కూరు మున్సిపాలిటీకి చెందిన ఓ మహిళ అంతక్రియలలో పాల్గొన్నందుకు వెళ్లిన పట్టణ వాసులకు వెలుగులు లేకపోవడంతో త్రీవ ఇబ్బందులకు గురయ్యారు. రాత్రి సమయం కావడంతో వాహనాలు వెలుతురే వీరికి ధిక్కైంది. ఈ పరిస్థితిని స్థానిక మున్సిపాలిటీ అధికారులపై పట్టణ ప్రజలు త్రీవంగా విమర్శించారు. ఇక్కడ మాత్రం కనీసం మంచినీళ్ల కోసం ఎవరు పట్టించుకోకపోవడం దారుణం. ఇప్పటికైనా వైకుంఠ ధామంలో విద్యుత్, త్రాగునీరు, శుభ్రత వంటి ప్రాథమిక వసతులు కల్పించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# అంబేద్కర్ భవనంకు భూమి పూజ కార్యక్రమం

## ఎన్నో ఏండ్ల కల నెరవేర్చుతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి ధన్యవాదాలు



**ఆత్మకూరు (ఎం), జూన్ 23(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా మండల కేంద్రంలోని ఇంద్రానగర్ కాలనీ వాసుల 30 ఏండ్ల కల ప్రభుత్వ విప్, శాసన సభ్యులు బీర్ల ఐలయ్య చొరవతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ చేతుల మీదుగా అంబేద్కర్ భవనంకు భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, ఎస్సి సెల్ పట్టణ అధ్యక్షులు కూరెళ్ళ అనిల్,నాయకులు పంజాల నర్సయ్య, నాగం లక్ష్మారెడి, తవిటి రాములు,ఎద్దు వెంకన్న, దొంతరబోయిన భాస్కర్,కోరే మల్లేష్ ,ఉగ్గె నరేష్, దిగోజు నరసింహచారి,ఎండీ జహంగీర్,ఎండీ మజీద్, ఎలగం దుల శ్రీనివాస్, బద్దుల వెంకన్న,వేముల గణేష్,గట్టు రాజు, కొంగరి విద్యాసాగర్,డబ్బేటి లక్ష్మణ్,గట్టు శేఖర్,బూడిద శేఖర్, ఎలగందుల మహేష్,చిత్తర్ల అనిల్,మామిడి అనిల్,దిగోజు భరత్ తదితరులు పాల్గొన్నారు.



# కందిమల్ల యువసేన ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**రామన్నపేట,జూన్ 22 (వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండలంలోని నీర్నేముల గ్రామానికి చెందిన నోముల రవి వర్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కందిమల్ల యువసేన వ్యవస్థాపకులు కందిమల్ల గోపాల్ రెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. మృతుని కుటుంబానికి ఎల్ల వేళలా అందుబాటులో ఉండి ఆదుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చల్లా సత్య ప్రకాష్, నోముల నరసింహ, నోముల యాదగిరి, సత్యనారాయణ, నోముల ప్రవీణ్, నోముల విష్ణు, ముత్యాల శివ, స్వామి, శివకుమార్, సాయిలు, సత్తయ్య పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని పరిరక్షించాలి

**భూదాన్ పోచంపల్లి, జూన్ 23 (వార్తా వేదిక సూర్య):** మండలంలోని దంతూరు గ్రామంలో సర్వేనెంబర్ 210లో 7. 15 గుంటల పోరంబోకు భూమిని పరిరక్షించాలని కోరుతూ ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు సోమవారం వినతి పత్రం అందజేశారు.



ఈ భూమిని శివారెడ్డి గూడెం గ్రామానికి చెందిన కొంతమంది కబ్జాకు పాల్పడు తున్నారని, ఆరోపించారు. ఈ సర్వేలో 16 ఎకరాల 14 గుంటల భూమి ఉండగా ఇప్పటికే 8 ఎకరాలకు పైగా లావని పట్టా చేయడం జరిగిందని మిగిలిన 7.15 కుంటల భూమిని పరిరక్షించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు ఆర్ జనార్ధన్, ప్రగతిశీల యువజన సంఘం పట్టణ కార్యదర్శి పగడాల శివ, నాయకులు నరసింహ, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.






# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

**ఆత్మకూరు (ఎం), జూన్ 23(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులైన ఆంబోజు శ్రీనివాస్ కు 45000 రూపాయలు, కన్నబోయిన రాజుకు 60000 రూపాయల చెక్కును తాజా మాజీ జడ్పీటీసీ సభ్యులు నరేందర్ గుప్తా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి, ఇందిరమ్మ కమిటీ మెంబర్ వస్తుపుల ఎల్లయ్య,ఆంబోజు నర్సింహా,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డి.సి.పి ఆకాంక్ష్ యాదవ్

**మోత్కూరు, జూన్ 23(వార్త వేదిక సూర్య):** మోత్కూరు పోలీస్ స్టేషన్ ను యాదాద్రి భువనగిరి డీసీపీ ఆకాంక్ష్ యాదవ్ సోమవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు



నిర్వహణ తదితర సమీక్ష నిర్వహించారు. నూతన ఎస్.హెచ్.ఓ. బాధ్యతలు స్వీకరించిన రోజే అధిక అధికారులతో సమావేశమై పలు మార్గదర్శకాలు ఇచ్చారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్పందించి వేగవంతంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి, సిఐ వెంకటేశ్వర్లు ఉన్నారు.

# కొత్త పంట రుణాల కోసం డిసిసిబి చైర్మెన్ సానుకూలం...

**మోత్కూరు, జూన్ 23(వార్త వేదిక సూర్య):** ఎల్ .టీ.లోన్స్ కల్పించుట, కొత్త పంట రుణాలను మంజూరు చేయాలని డిసిసిబి చైర్మన్ సానుకూలంగా కుంభం శ్రీనివాస్ రెడ్డిని కోరినట్లు సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం నాడు నల్లగొండ జిల్లా కేంద్రంలోనీ డిసిసిబి బ్యాంక్ లో జరిగిన 144వ, జిల్లా సర్వ సభ సమావేశంలో వెంకటేశ్వర్లు పాల్గొన్నట్లు చెప్పారు. సహకార సంఘానికి ఇవ్వవల్సిన డివిడెంట్, వరి ధాన్యం కొనుగోలు పై వచ్చే కమీషన్ తమకే ఇచ్చుటకు సిసిబి చైర్మన్ కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు వెంకటేశ్వర్లు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

# యువత స్వతగా ఎదగాలి

**మోత్కూరు, జూన్ 23(వార్త వేదిక సూర్య):** యువత స్వయం ఉపాధి కల్పించుకొని స్వతగా ఎదగాలని ఏపీ ఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు గుర్రం లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి లు అన్నారు. సోమవారం నాడు



అంబేద్కర్ చౌరస్తా వద్ద పట్టణ కాంగ్రెస్ నాయకులు గుండు శ్రీను, అన్నెపు నర్సింహ్మా లు ఏర్పాటు చేసిన పానీ పూరి సెంటర్ ‘ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం పరిస్థితుల్లో యువత విద్యాల కోసం ఎదురు చూడకుండా స్వతగా ఏదైనా వ్యాపారం పెట్టుకొని ప్రజలకు నాణ్యమైన సేవలందించి లాభాలు అర్థించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మలిపెద్ది మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కె.జి.బి.వి విద్యార్థులకు పారా లీగల్ ఆధ్వర్యంలో అవగాహన

**మోత్కూరు (గుండాల),జూన్ 23(వార్త వేదిక సూర్య):** విద్యార్థులు చెడు మార్గాల వెళ్లకుండా గురువులు, తల్లిదండ్రులు చెప్పిన విధానాన్ని అలవర్చుకోవాలని పారా లీగల్ వాలంటీర్లు కురుమేటి యాదయ్య, కానుగంటి శ్రీశైలం,ఎం డి మౌలానా లు అన్నారు. సోమవారం నాడు గుండాల మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని వారు సందర్శించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఫోన్ వాడకూడదని, పాఠశాలలో ఏ లాంటి సమస్యలు ఉపాధ్యాయుల ద్వారా పరిష్కరించుకోవాలని అలా వీలు కానీ పక్షంలో తమను సంప్రదించాలని కోరారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






# పేదల విద్యపైన చిత్త శుద్ధిలేని రాష్ట్ర ప్రభుత్వం

### జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున

**నల్లగొండ,23జూన్ (వార్త వేదిక సూర్య):** కెవిపిఎస్ జిల్లా స్థాయి శిక్షణ తరగతుల సందర్భంగా రెండవ రోజు పాలడుగు నాగార్జున మాట్లాడుతూ గురుకులాలను నిర్వీర్యం చేస్తున్నారని బెస్ట్ అవైలబుల్ స్కీం విద్యార్థినీ విద్యార్థులకు నాలుగు సంవత్సరాలుగా పెండింగ్ బిల్లులు ఉండడం వలన జిల్లాలో విద్యార్థులను స్కూల్లో జాయిన్ చేసుకోవడం లేదని ఫీజులు కట్టమని పుస్తకాలు బట్టలు కొనమని ఎంతో మనోవేదనకు యజమాన్యాలు గురిచేస్తున్న అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర మంత్రులు కానీ జిల్లా కలెక్టర్ కానీ ఎలాంటి శ్రద్ధ చూపడం లేదని అన్నారు. విద్యార్థులకు విద్య అందించుటకు ఇప్పటికైనా పెండింగ్ బిల్లును విడుదల చేసి ప్రతి ఒక్క విద్యార్థిని పాఠశాలలో జాయిన్ చేయించి బట్టలు పుస్తకాలు అందించాలని కోరారు. సంక్షేమ హాస్టల్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని అన్నారు.ప్రకటనలకి ఆర్భాటాలకే పరిమితమైన మెనూ ఎక్కడా




సక్రమంగా అమలు చేయడానికి అవసరమైన సిబ్బంది లేరని కనీసం ఈ పూటన ఏమి పెట్టాలి అనేది కూడా ప్రభుత్వం నిర్ణయించకపోవడం సిగ్గుచేటని అన్నారు. మెరుగైన విద్య అందించుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో దళితుల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నామని భవిష్యత్తులో విద్యా వైద్యం ఉపాధి ఇండ్లు ఇళ్ల స్థలాలు ఉపాధి హామీ సమస్యలపై పోరాటాలు చేస్తామన్నారు. రెండవ రోజు రాజకీయ అర్థశాస్త్రం పాఠాన్ని సోషల్ మీడియా రాష్ట్ర ఇంచార్జ్ పిట్టల రవి గారు బోధించారు. సంఘ నిర్మాణం అని పద్ధతులు భవిష్యత్తు కర్తవ్యాలను జిల్లా కార్యదర్శి పాలడుగు నాగ అర్జున బోధించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శీను ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. రాష్ట్ర కమిటీ సభ్యులు రెవిడాల పరుశరాములు, సిఐటియు జిల్లా నాయకులు పెంజర్ల సైదులు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, జిల్లా ఆఫీస్ బేరర్స్ ఒంటెపాక కృష్ణ, గాదె నరసింహ, కోడిరెక్క మల్లయ్య, బొల్లు రవీందర్, పెరికె విజయకుమార్, చిలుముల రామస్వామి, దండు రవి, దేవయ్య, బొల్లంపల్లి రవి, బొడ్డు బాబురావు, తక్కెళ్ళపల్లి శ్యామ్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మూసుకు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## చిట్యాల పట్టణంలో ఘనంగా డాక్టర్ శ్యాంప్రకాశ్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు

**చిట్యాల రూరల్, జూన్ 23(వార్త వేదిక సూర్య):** చిట్యాల పట్టణ కేంద్రం లో బీజేపీ చిట్యాల పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ ఆధ్వర్యంలో జన సంఘ్ వ్యవస్థాపకులు కేంద్ర మాజీ మంత్రి వర్యులు డా।। శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారి త్యాగాన్ని స్మరించుకుంటూ బలిదాన్ దివస్ సందర్బంగా అయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించిడం జరిగింది అనంతరం పట్టణ కేంద్రం లో మొక్కలు నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో నకరికల్లు నియోజకవర్గ ఇన్చార్జి ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకరికంటి మొగులయ్య ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య బీజేపీ జిల్లా కార్యదర్శి బోడిగే అశోక్ గారు బిజెపి సీనియర్ నాయకులు చికిలంమెట్ల అశోక్. కన్నబోయిన మహాలింగం. పల్లె వెంకన్న.గంజి గోవర్ధన్. కంచర్ల శంకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి కందటి చంద్రారెడ్డి. చుంచు శీను.బూత్ అధ్యక్షుడు దామరోజు నాగరాజు.పాలకూర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కీలక ఆదేశం అమ్మ భవాని ఎత్తిపోతల నిర్మాణ పనుల పరిశీలన

**దేవరకొండ, 23జూన్ (వార్త వేదిక సూర్య):** సోమవారం నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వైజాగ్ కాలనీ వద్ద ఉన్న అమ్మ భవాని లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పంప్ హౌస్ వద్ద నిర్మాణ పనులను పరిశీలించినారు ప్రాజెక్ట్ నిర్మాణములో భాగంగా ఏమైనా దంకులు ఉంటే తెలియజేయాలని ఇంజనీర్ అధికారులను కోరారు

సోమవారం కలెక్టర్ ఈలా త్రీ పార్టీ వైజాగ్ కాలనీ వద్ద ఉన్న అమ్మ భవాని లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పంప్ హౌస్ వద్ద నిర్మాణ పనులను పరిశీలించారు.

ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా ఏమైనా అడ్డంకులు ఇబ్బందులు ఉంటే తెలియజేయాలని ఇంజనీర్ అధికారులకు కోరారు ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా అవసరమైన భద్రత చర్యలు తీసుకోవాలని భూసేకరణ సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి



తీసుకురావాలని పనులు వేగం చేసి త్వరగా పూర్తి చేయాలని చెప్పారు నాగార్జునసాగర్ ప్రాజెక్టు నీటిమట్టం ఆధారంగా 11 గ్రామాల్లోని సుమారు 13వేల 48 ఎకరాల ఆకట్టుకు సాగునీరు అందించేందుకు గాను 184 కోట్ల రూపాయల ఎవయంతో చేపట్టిన అమ్మ భవాని ప్రాజెక్ట్ నిర్మాణంలో పనులను వేగవంతం చేసే తరగతినా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు ప్రాజెక్టు పనుల్లో భాగంగా ఇటీవలనే జిల్లా కలెక్టర్ భూ సేకరణ పై 32 లక్షల రూపాయలను విడుదల చేయగా శాసన సభ్యుల ఆధ్వర్యంలో రైతులకు చెక్కులు పంపిణీ చేసిన విషయం తెలిసినదే

జిల్లా కలెక్టర్ వెంటనే దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి ప్రాజెక్టు సూపర్ అంటే ఇంజనీర్ బద్రునాయక్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎలమందయ్య డిప్యూటీ ఇంజనీర్ ప్రభాకర్ ఏఈ శివరాజ్ ప్రాజెక్టు మేనేజర్ దినేష్ రమేష్ నేడు గుం తాసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యాలను చేరుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలి

**దేవరకొండ, 23జూన్ (వార్త వేదిక సూర్య):** కొండమల్లేపల్లి మండల కేంద్రంలో సోమవారం నాడు సోషల్ హెల్పర్ రెసిడెన్షియల్ స్కూల్లో జరిగిన ఎంపైర్మెంట్ ప్రోగ్రాంకు కొండమల్లేపల్లి ఎంఈఓ ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ బాలలకు హక్కులు అవకాశాలను సద్వినియోగం పరుచుకొని మంచి విద్యను అభ్యసించి తమ తమ లక్ష్యాలను పతి ఒక్కరు నేర్చుకొని ప్రతి ఒక్కరు సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండాలని సమాజ పౌరులుగా ఎదగాలని ఎంఈఓ సూచించారు. బాల్య వివాహాలు జరగడానికి గల కారణాలు బాల్య వివాహాల వలన జరిగా అనర్ధాల గురించి వరలక్ష్మి మాట్లాడారు ఆపద




సమయంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 గురించి గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి ఉమెన్ సెల్ఫ్‌లైన్ శ్రీదేవి పర్సనల్ హై జిన్ గురించి అనూష ఏఎన్ఎం విద్యార్థి లక్షయాలను చేరే మార్గాలను అనురాధ అవగాహన కల్పించడం జరిగినది . సోమవారం రోజు న సోషల్ హెల్పర్ రెసిడెన్షియల్ స్కూల్లో జరిగిన గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ ప్రోగ్రాంకు ఎంఈఓ నాగేశ్వరరావు ఐ సి డి ఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ టీచర్లు అనురాధ పద్మప్రియ హెల్త్ డిపార్ట్మెంట్ అనూష సిస్టర్ చైల్డ్ హెల్ప్ లైన్ నుండి లక్ష్మణ్ ఉమెన్స్ హెల్ప్ లైన్ శ్రీదేవి పాఠశాల సిబ్బంది ఆరో తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులు పాల్గొనడం జరిగినది

## అన్ని దానాల కన్నా విద్యా దానం గొప్పది

**దేవరకొండ, 23జూన్ (వార్త వేదిక సూర్య):**

జై శ్రీ వేదం కుల మత భేదం లేకుండా అందరికీ వేదం నేర్పబడును శ్రీ సత్య సాయి బాబా ఆధ్యాత్మిక ధర్మక్షేత్రం చింత చెట్టు తండా రోడ్ కొండమల్లేపల్లి లో వేద పాఠశాల ప్రారంభించాము వేదం బోధించేవారు శ్రీ రాఘవేంద్ర ఆచార్యులు ఋగ్వేద పండితులు



10 మంది వేద విద్యార్థులు ఉన్నారు ఈ యొక్క వేద పాఠశాల వేద విద్యార్థులకు పోషించడానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని దేవరకొండ నియోజకవర్గం నల్లగొండ జిల్లా భక్తులందరికీ కోరుచున్నాను అన్ని దానాల కన్నా విద్యా దానం గొప్పది అంటారు అందులో వేద విద్య సాక్షాత్తు భగవత్వ రూపంలో భావిస్తారు మన భారతదేశంలో అటువంటిది వేద విద్య నేర్చుకుంటున్న వేద విద్యార్థులకు సహాయ సహకారం అందిస్తే మానవ జన్మ సుకృతంగా భావించవచ్చు జన్మజన్మల పుణ్యం గా భావించవచ్చు.ద

## వృత్తి శిక్షణ కొరకు దరఖాస్తులను ఆహ్వానం

**నల్లగొండ, జూన్ 23 (వార్తా వేదిక సూర్య):**

తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో జిల్లా లో అర్హులైన మైనారిటీ ల (ముస్లిం,సిక్కులు,బౌద్ధులు, జైనులు పార్శీకులు) నుండి వృత్తి శిక్షణ కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నదని జిల్లా మైనారిటీస్ సంక్షేమశాఖ అధికారి ఓ ప్రకటన లో తెలిపారు. వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాలలో రూబీ2.00 లక్షలలోపు మరియు గ్రామీణ ప్రాంతాలలో రూబీ1.50 లక్షలలోపు ఉండి అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులను కలెక్టర్ ఆఫీసు భవన సముదాయములో జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ, నల్గొండ కార్యాలయములో జూన్ 27వ తేదీలోపు సమర్పించాలని,అభ్యర్థులు తమ దరఖాస్తుతో పాటు ఆదాయ ధృవీకరణ పత్రం, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డ్, విద్యార్హత సర్టిఫికెట్స్ మరియు పాస్పోర్ట్ సైజ్ ఫోటో (02) కాపీలను జతపరచాలి అని జిల్లా మైనారిటీస్ సంక్షేమశాఖ అధికారి తెలిపారు.

**వృత్తి శిక్షణ అర్హతలు:**

కోర్సు పేరు- డిజిటల్ మార్కెటింగ్ మేనేజర్
విద్యార్హత- ఇంటర్ & పైన
వయసు -18-35 సంవత్సరాలు

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

### పేదలను విస్మరించి అనర్హులకు ఇండ్లు మంజూరు చేయడాన్ని తప్పుపట్టారు.
### ఇందిరమ్మ కమిటీలను రద్దు పరచి గ్రామ సభల ద్వారానే ఇందిరమ్మ ఇల్లు సెలెక్ట్ చేయాలని కోరారు
### మల్లు లక్ష్మి ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిమాండ్

**నల్లగొండ,23జూన్ (వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలను విస్మరించి అనరులకే ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇండ్లు మంజూరు చేయడానికి తప్పు పట్టారు గ్రామ సభల ద్వారా ఇందిరమ్మ ఇల్లు సెలెక్ట్ చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్ సీవీ హెశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలైన ఇందిరమ్మ ఇండ్లు కొద్ది మందికే ఇచ్చి చేతులు దులుపుకుంటుందని అర్హత ఉన్న పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలన్నారు. ఈరోజు దొడ్డి కొమరయ్య భవనంలో ఐద్వా నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం ఐద్వా అధ్యక్షరాలు పోలేబోయిన వరలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మల్లు లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం పేదల జీవితాలతో చెలగాటం ఆడుతుందని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు అయినా ఇందిరమ్మ ఇండ్లు ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లు, మహిళలకు 2500 ఇతర సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలను లక్షాధికారులను చేస్తామన్న మాట ఏమైందని ప్రశ్నించారు? ప్రతి గ్రామంలో మహిళ స్త్రీ శక్తి భవనాలను నిర్మించాలని అర్హత ఉన్న వారందరికీ వృత్తి శిక్షణ అందించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలను కోటీశ్వరులు చేయడం అంటే ఉన్న



సంక్షేమ పథకాలను ఊడదీయడం కాదని వృత్తి నైపుణ్యం ఉన్న ప్రతి ఒక్కరికి లోన్లు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. చదువుకున్నా నిరుద్యోగ యువతులు ఈరోజు పనులు లేక అల్లాడుతున్నారని నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. ఉపాధి హామీ పనులు నిర్వీర్యం చేశారని చేసిన పనికి కూలి లేదని చేద్దామన్న పనిలేదని ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోవడం వలన ఉపాధి పనులు దొరకడం లేదని అన్నారు. సంవత్సరానికి 200 పనిదినాలు రోజుకు 600 కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కక్ష వైఖరితో ఉపాధి పనులకు నిధులను కేటాయింపులు జరపడం లేదని తెలిపారు. దేశంలో మహిళలపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై దాడులు జరుగుతున్నా మోడీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా కనీసం ఒక్క పథకమైన మహిళలకు అమలు చేశారా అని నిలదీశారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ మద్యం మత్తు పదార్థాలు గంజాయి డ్రగ్స్ అశ్లీల సినిమాల వలన సమాజంలో దుష్పరిణామాలు ఏర్పడుతున్నాయని అన్నారు దీని వలన అనేక దాడులు దౌర్జన్యాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రజలందరికీ విద్యా వైద్యం ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ వైద్యశాలలో మహిళలకు వైద్యం అందడం లేదని తీవ్రమైన నిర్లక్ష్యానికి గురై అనేకమంది ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. జిల్లాలో గల్లి గల్లి కి బెల్ట్ షాపులు అయ్యాయని ఆర్థికవనరులపైనే ప్రభుత్వం ఆధారపడు తుందని ప్రజల జీవితాలను గాలికి వదిలేశారని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం సరే కానీ బస్సుల సంఖ్య పెంచాలని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఐద్వారాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, జిట్టా సరోజ జిల్లా ఆఫీసు బేరర్స్ పాదూరి గోవర్ధన, తుమ్మల పద్మ, భూతం అరుణ్ కుమారి, బోయిన నాగమణి, కారంపూడి ధనలక్ష్మి, మర్రిగూడెం లక్ష్మి, సుల్తానా,ధనవత్ కౌసల్య, జంజిరాల ఉమా,బోల్లేపల్లి మంజుల తదితరులు పాల్గొన్నారు.

# యువత బాధ్యతాయుత జీవితానికి అడుగులు వేయాలి

### మిషన్ పరివర్తన్‌లో టూ టౌన్ పోలీసుల చైతన్య కార్యక్రమం

**నల్లగొండ, జూన్ 23 (వార్తా వేదిక సూర్య):** రోజున మిషన్ పరివర్తన్ కార్యక్రమం క్రింద నల్లగొండ టూ టౌన్ పోలీసులు విద్యార్థులలో మాదకద్రవ్యాలపై అవగాహన కల్పిస్తూ, పర్యావరణ పరిరక్షణపై చైతన్యం నింపే గొప్ప కార్యక్రమాన్ని చేపట్టారు. టూ టౌన్ పరిధిలోని అక్షర పాఠశాల మరియు రామగిరి ప్రభుత్వ బాయ్స్ హై స్కూల్‌లలో మొక్కలు నాటి, అనంతరం విద్యార్థులతో చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టూ టౌన్ సీఐ రాఘవులు మాట్లాడుతూ.. ఇవాళ మత్తు పదార్థాలు మన యువతను మౌనంగా నాశనం చేస్తున్నాయి. విద్యార్థి దశలోనే సరైన మార్గనిర్దేశనం అవసరం. మీ జీవితాన్ని



మద్యపానానికి కాదు, మానవతకు అంకితం చేయండి. ప్రతి మొక్కను నాటి రక్షించడం లాగే, మీ భవిష్యత్తుని కాపాడుక ోవాలంటే మత్తు దురాచారాల నుంచి దూరంగా ఉండాలి అని చెప్పారు. అదేవిధంగా ఎస్సై సైదులు మాట్లాడుతూ మీరు మత్తులో మునిగిపోవాలనుకుంటే మీ కలలన్నీ కరిగిపోతాయి. మానసిక ధైర్యం, శారీరక ఆరోగ్యం మీరు చెరిపేసుకోవద్దు. విద్యార్థి దశను విలువైనదిగా మార్చుకునేందుకు మంచిని అనుసరించండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జైకర్ , ఏఎస్ఐ శ్రీధర్ , హెడ్ కానిస్టేబుళ్లు బాలకోటి, వెంకన్న, సతీష్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోలోజు నాగేంద్ర చారి, పాఠశాల సిబ్బంది, రామగిరి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్త భీమనపల్లి శ్రీకాంత్, యలిజాల నరసింహ పాఠశాలల యాజమాన్యం పాల్గొన్నారు.




## మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన సదస్సు

**నల్లగొండ,23జూన్ (వార్త వేదిక సూర్య):**

మాదకద్రవ్యాలు, డ్రగ్స్ కు విద్యార్థులు దూరంగా ఉండాలని, విద్యే లక్ష్యంగా విద్యార్థులు ముందుకు సాగాలని చండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. ఆదిరెడ్డి, ఎస్ఐ ఎన్. వెంకన్న గౌడ్‌లు అన్నారు. సోమవారం చండూరు మున్సిపాలిటీలోని గాంధీజీ విద్యా సంస్థలలో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం మరియు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. నేటి సమాజంలో మాదకద్రవ్యాలు, డ్రగ్స్ కు అలవాటు పడిన యువత బంగారు భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని అన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, వాటి దుష్ఫలితాలు బంగారు భవిష్యత్తును నాశనం చేస్తాయని అన్నారు. తల్లిదండ్రులు ఎంతో ఆశలతో పెంచి పెద్ద చేశారని, విద్యే లక్ష్యంగా ముందుకు సాగి, ఉద్యోగ ఉపాధి అవకాశాలతో బంగారు బాటలు వేసుకోవాలని, కుటుంబ పోషణకు సహాయకులుగా ఎదగాలని ఆశిస్తుంటారని, అటువంటి కుటుంబాల్లో నుండి వచ్చిన విద్యార్థులు తెలిసో, తెలియకో మాదకద్రవ్యాల పట్ల ఆకర్షితులు కావద్దని కోరారు. ప్రస్తుత సమాజంలో గంజాయి, మాదకద్రవ్యాలు విచ్చలవిడిగా యువత వినియో గిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని అన్నారు. ముందు జాగ్రత్తగా విద్యార్థులు వాటికి దూరంగా ఉండి, తల్లిదండ్రులకు, పుట్టిన ఊరుకు, పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. మాదకద్రవ్యాలకు, డ్రగ్స్ కు వ్యతిరేకంగా సీఐ ఆదిరెడ్డి విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు.



అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.

ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, అనంత చంద్రశేఖర్, గంట సత్యం, గజ్జల కృష్ణారెడ్డి, ఎస్ఐ లింగారెడ్డి, కానిస్టేబుల్లు రాంబాబు, కౌశిక్, శ్రీకాంత్, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ఇన్చార్జి ప్రిన్సిపల్ కందుల కృష్ణయ్య, పులిపాటి రాధిక, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 27న జిపి కార్మికుల చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి...

### జిల్లా కార్యదర్శి సిహెచ్ లక్ష్మీనారాయణ

**నల్లగొండ, జూన్ 23 (వార్తా వేదిక సూర్య):** గ్రామపంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందర ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 27న జరిగే చలో హైదరాబాద్ పంచాయతీ రాజ్ కమిషనర్ ధర్నాకు కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని, తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి చిన్నపాక లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందర మేం అధికారంలోకి వస్తే మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేస్తామని కనీస వేతనాలు అమలు చేస్తామని అర్హత కలిగిన వాళ్లను పర్మినెంట్ చేస్తామని అనేక హామీలు ఇచ్చింది. 18 నెలలు గడుస్తున్న ఈ కాలంలో అనేకమార్లు పంచాయతీరాజ్ శాఖ మంత్రి కమిషనర్‌కు తమ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాలు ఇచ్చిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వేతనాలు కూడా సకాలంలో రావడంలేదని గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికుల ఖాతాలో వేస్తామన్న వేతనాలు కూడా వేయడం లేదని ఆరోపించారు. ప్రత్యేక అధికారుల పాలనలో కార్మికులను అదిరించి బెదిరించి వెట్టిచాకిరి చేయిస్తున్నారని ఆరోపించారు. ప్రమాద బీమా ఆరోగ్య బీమా, బిల్ కలెక్టర్లకు ప్రత్యేక హోదా లాంటి అంశాలు ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయని అన్నారు. త్వరలో గ్రామపంచాయతీ ఎన్నికలు రాను నందున



ఈ లోపే గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలని వెంటనే అమలు చేయాలని కోరారు. లేకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








### ఘనంగా డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ

# బలిదాన్ దివాస్

**చౌటుప్పల్,23జూన్ (వార్త వేదిక సూర్య):** దేశం కోసం పరితపించిన డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ కోరిక మేరకు ప్రధాని నరేంద్ర మోడీ ఆర్టికల్ 370ని రద్దు చేయడం జరిగిందని బిజెపి నాయకులు పేర్కొన్నారు. చౌటుప్పల్ పట్టణంలో సోమవారం పార్టీ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ



ఐక్యత కోసం ఆయన చేసిన కృషిని, త్యాగాలను కొనియాడారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమం లో నాయకులు దూడల బిక్షం గౌడ్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, కైరంకొండ అశోక్, చినుకని మల్లేశం, కడారి ఐలయ్య యాదవ్, కట్ట కృష్ణ, గుండెబోయిన వేణు యాదవ్, ఉప్కాగుల నాగరాజు, తోకల మహేందర్ రెడ్డి, పగిళ్ల లింగారెడ్డి, కడవేరు పాండు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పచ్చిరొట్ట ఎరువులను వాడి భూసారన్ని పెంచుకోవాలి

**- ఏవో ముత్యాల నాగరాజు**

**చౌటుప్పల్, 23జూన్ (వార్త వేదిక సూర్య):** రైతులు తమ వ్యవసాయ భూములలో పచ్చి రొట్ట ఎరువులను వాడి భూసారాన్ని పెంచుకోవాలని చౌటుప్పల్ మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు తెలిపారు. సోమవారం మండలంలోని పంతంగి గ్రామంలో చీరిక సంజీవరెడ్డి, అలివేలు, శాగ వెంకట్ రెడ్డి, అంజిరెడ్డి తదితర రైతులు పచ్చి రొట్ట ఎరువులుగా వేసిన జిలుగ పంటలను ఏవో నాగరాజు



పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రైతులందరూ పచ్చిరొట్ట ఎరువులను వాడి భూసారాన్ని పెంచుకోవాలని, ఎరువుల వాడకాలని తగ్గించి అధిక దిగుబడులు పొందాలని తెలిపారు. ఏవో నాగరాజు వెంట వ్యవసాయ విస్తరణ అధికారి కాటుక వెన్నెల ఉన్నారు.


## పోలీసు గ్రీవెన్స్ డేలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్




**నల్లగొండ,23జూన్ (వార్త వేదిక సూర్య):** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 52 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి, వినతులు స్వీకరించి, సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి, వేగంగా స్పందించి, చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ, శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల కోసం నిరసన

**మోటకొండూరు,జూన్ 23(వార్త వేదిక సూర్య):** మోటకొండూరు మండలం కొండాపురం గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు తప్పుడు సమాచారం తో ఇళ్ళు కేటాయించారని ప్రజలు గ్రామలు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆందోళన వ్యక్తం చేయ్యడం జరిగింది కార్యదర్శికి ఇందిరమ్మ కమిటీ సభ్యులపై చర్యలు తీసు కోవాలని అలాగే అర్హులు గల పెద ప్రజలకు ఇళ్ళు వచ్చే విధంగా



చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాసరి సుధాకర్ రెడ్డి, కొప్పుల నర్సిరెడ్డి,గుడ్డెటి యాదగిరి, పంజాల మల్లేష్ గౌడ్, పంజాల విజయ, పంజాల ప్రమీల, కొండా వాణి పంజాల అంజమ్మ తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం..

**చౌటుప్పల్, 23జూన్ (వార్త వేదిక సూర్య):**
లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ 10 వా నూతన కమిటీ ప్రమాణ స్వీకారం సోమవారం రోజున చౌటుప్పల మున్సిపాలిటీ లోని వలిగొండ రోడ్డులో గల లయన్స్ భవన్ నందు నూతన ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా మాజీ మల్టిపుల్ చైర్పర్సన్ తీగల మోహన్ రావు గారు విచ్చేసి మాట్లాడుతూ. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థలోనే 210 దేశాలలో ఏర్పాటు చేసుకొని ప్రతి సంవత్సరం వందల కోట్ల రూపాయలను సేకరించి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంస్థ అని అన్నారు. రెండవ వైస్ డిస్టిక్ గవర్నర్ కోడె సతీష్ కుమార్ క్లబ్బులో నూతనంగా చేరినటువంటి సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. మొదటి వాయిస్ డిస్టిక్ గవర్నర్ కె.వి ప్రసాద్ ఈ సంవత్సర క్లబ్ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది.

ఈ సందర్భంగా మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ ఏర్పడి పది సంవత్స రాలుగా చౌటుప్పల మండలంలో లక్షల రూపాయలతోటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అని అన్నారు. అదేవిధంగా క్లబ్ సభ్యుల సహకారంతోటి ఉచిత కంటి



ఆసుపత్రిని నిర్మించుకొని వందల మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ జిల్లా నాయకులు చెరుపల్లి నరసింహ, సత్యనారాయణ, రవీందర్రావు, నూతన అధ్యక్షులుగా తీరం దాస్ జగన్నాథ్, కార్యదర్శి పాషా, కోశాధికారి సిలివేరు మంగయ్య, నూతన కమిటీ దాచేపల్లి ప్రకాష్ గుప్తా, మొగుదాల రమేష్ గౌడ్, గోశిక కరుణాకర్, నాంపల్లి



రమేష్, పోలోజు శ్రీనివాస చారి, ఉప్పు ఆంజనేయులు, కాసుల వెంకటేశం, కటకం ప్రశాంత్, కొసనం రాంరెడ్డి, శ్రీనివాస ప్రసాద్, చింతల తిరుమలరెడ్డి, భాస్కర్ రెడ్డి, వేముల నరసింహ, కామిశెట్టి భాస్కర్, గోవర్ధన్ రెడ్డి, బత్తిని రఘు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# నియోజకవర్గ కేంద్రమైన ఆలేరులో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టాలి

**ఎంఏ ఇగ్బాల్ సిపిఎం జిల్లా నాయకులు**

**ఆలేరు, 23జూన్ (వార్త వేదిక సూర్య):**
సోమవారం రోజున సిపిఎం ఆలేరు పట్టణ కమిటీ సమావేశము సీనియర్ నాయకులు వడ్డేమాన్ బాలరాజు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన ఆలేరు ప్రాంతంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టాలని నియోజకవర్గ కేంద్రంలో ఇలాంటి స్కూల్ ఉండడం వలన విద్యార్థులు అందరికీ విద్యా వ్యవస్థకు సైతం ఉపయోగకరంగా ఉంటుందని అలా కాకుండా ఇతర ప్రాంతాల్లో నిర్మించడం వలన విద్యార్థులకు రవాణా అసౌకర్యం కలుగుతుందని ఆయన అన్నారు ఆలేరు పేరుకు నియోజకవర్గ కేంద్రం అయినప్పటికీ ఇది కేవలం నామమాత్రంగా మిగిలిపోయి ందని ఈ ప్రాంతానికి ప్రాతిధ్య వహించిన ప్రజాప్రతినిధులు అందరూ ఆలేరు ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేసి ఈ ప్రాంతంకి రావాల్సిన ప్రభుత్వ కార్యాలయాలు ఇతర సౌకర్యాలను ఇతర మండలాలకు తరలించుకుపోవడం వలన ప్రజలకు అసౌకర్యం కలగడంతో పాటు




ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోవడం లేదని అన్నారు నియోజకవర్గ కేంద్రంలో అనేక వసతులు ఉన్నప్పటికీ గత ఎమ్మెల్యే గారు మెడికల్ కాలేజ్ ను గుట్ట ప్రాంతానికి తరలించుకుపోవడం ఈ ప్రాంత ప్రజలకు అన్యాయం చేయడం కాకుండా మెడికల్ కాలేజ్ యొక్క సేవలను కూడా విస్తృతం చేసేపరిస్థితి లేకుండా పోయిందని జాతీయ రహదారికి రైల్వే లైన్ కు దగ్గరగా ఉండవలసినటువంటి ఉన్నతమైనటువంటి విద్యాసంస్థలు నాయకుల స్వార్థ ప్రయోజనాల కోసం తమకు అనుకూలమైన స్థలాల్లో తమకు భూములు ఉన్న ప్రాంతంలో ఏర్పాటు చేసుకొని తగాదాలు పడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు వెంటనే కల్పించుకొని ఆలేరు ప్రాంతానికి మంజూరు అయినటువంటి ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాన్ని ఆలేరు పట్టణము లేక పరిసర ప్రాంతంలో నిర్మాణం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు మొరిగాడి రమేష్ బొప్పిడి యాదగిరి కాసుల నరేష్ రాజేష్ మాదాని నవీన్ ఘనగాని మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# యాదవులకు మంత్రి పదవి ఇవ్వండి

**- జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్ యాదవ్**

**చౌటుప్పల్, 23జూన్ (వార్త వేదిక సూర్య):**
తెలంగాణ రాష్ట్రంలో40 లక్షల మంది ఉన్న యాదవ కురుమలకు మంత్రి పదవి ఇవ్వాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు.సోమవారం జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మేకల రాములు యాదవ్ పిలుపుమేరకు గొల్ల కురుమలకు మంత్రి పదవితో పాటు 3 ఎమ్మెల్సీలు 6 కార్పొరేషన్ పదవులు కేటాయించాలని,పీసీసీలో సమూచితస్థానం కల్పించాలని తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయమైన గాంధీభవన్ ముందు శాంతియుతంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. యాదవ గొల్ల కురుమలకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని నామినేటెడ్ పదవులలో గొల్ల కురుమలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

గొర్రెలు, మేకలకు వైద్య సదుపాయం, బీమా సదుపాయం కల్పించాలని కోరారు.తమ సామాజిక వర్గానికి మంత్రి పదవి



ఇచ్చేంతవరకు ఈ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. నా యొక్క పిలుపుమేరకు చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ఉన్నటువంటి యాదవ కుల బాంధవులు ఈ నిరసన కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.
అనంతరం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ గౌడ్




కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ యొక్క నిరసన కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ మరియు మండలం నుండి వెళ్లిన యాదవులు యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మార్గం నరసింహా యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మార్గం వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఎర సాని సతీష్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు గజ్జి పాండు యాదవ్, ఎర్రగోని మల్లేష్ యాదవ్, జాల అంజయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మేలుకొలిపే జ్వాలగా శ్యామప్రసాద్ ముఖర్జీ

**(స్వర్గీయ శామ్ ప్రసాద్ ముఖేర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా)**

జూన్ 23 స్వర్గీయ శామ్ ప్రసాద్ ముఖేర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా, సంకల్పంతో సిద్ధి ఎలా సాదించగలమో వారి జీవితమే ఒక గొప్ప ఉదాహరణ. వారు జీవితం కాలం నమ్మిన, పోరాడిన సిద్ధాంతం "ఒక దేశంలో, రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు, ఇద్దరు ప్రధానులు" నడవదు, నడవదు అని పోరాడి చివరకు తాను నమ్మిన సిద్ధతనికి జీవితాన్ని భారత మాతకు అర్పించిన జ్వాలా స్వర్గీయ ముఖేర్జీ.నాయకత్వానికి పుట్టినవాడు – సేవకు పెరిగినవాడు

**జననం మరియు ప్రాథమిక విద్య**

1901 జూలై 6న, కలకత్తాలో జన్మించిన డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ, భారత మేధోసంపదకు మహోన్నతంగా నిలిచిన సర్ అశు తోష్ ముఖర్జీ కుమారుడు.చిన్ననాటి నుంచే అసాధారణ మేధస్సు కలిగిన ఆయన, ప్రెసిడెన్సీ కళాశాల, కలకత్తా నుండి ఇంగ్లీష్ లో బీఏ, ఆ తర్వాత ఎంఏ మరియు బీఎల్ పూర్తి చేశారు. కేవలం 23 ఏళ్ల వయసులో, లండన్లోని లింకన్ ఇన్ నుండి బారిస్టర్ అయ్యారు – బ్రిటిష్ పాలనలో భారతీయుడిగా ఇది ఒక అరుదైన ఘనత.

**యువ వీసీగా విద్యా పునరుజ్జీవనపు దీపం- విద్యా లోకంలో అసాధారణ స్థానం**


కేవలం 33 ఏళ్ల వయసులో, ఆయన కలకత్తా విశ్వవిద్యాలయం ఉపకులపతిగా నియమితులయ్యారు (1934–1938).

ఆయన పదవీ కాలంలో:భారతీయ భాషలకు ప్రోత్సాహం, శాస్త్రీయ విద్యాభివృద్ధి,మహిళా విద్యకు ఆసక్తి,విద్య ద్వారా జాతీయత చైతన్యాన్ని ప్రేరేపించడం."విద్య అంటే కేవలం పాఠాలు కాదు అది దేశానికి ఆత్మను నూరిపోసే సాధనం" అని వారి నమ్మకం.దేశ విభజన రాజకీయాలను ఎదిరించిన జాతీయవాది. కాంగ్రెస్, హిందూ మహాసభ, జాతీయ చైతన్యంప్రారంభంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పట్ల మానసిక అనురక్తితో రాజకీయ జీవితం ప్రారంభించిన ముఖర్జీ, 1929లో బెంగాల్ శాసన మండలికి ఎన్నికయ్యారు. అయితే, కాంగ్రెస్ ముస్లిం లీగకు అండగా వ్యవహరించడాన్ని చూసి ఆయన అసహనం వ్యక్తం చేశారు.

ఆ తరువాత 1943 నుండి 1946 వరకు హిందూ మహాసభ అధ్యక్షుడిగా ఉన్నారు. ఆయన ప్రయత్నం హిందూ స్వాభిమానం పేరుతో విభజనకు వ్యతిరేకంగా జాతీయ ఐక్యతకు తన శక్తినంతా వద్దారు. ఒక రాజకీయ నాయకుడిగానే కాకుండా, సేవాతత్ర్వ యంతో బెంగాల్ కరువు (1943) సమయంలో ఆయన బెంగాల్లో లో పెద్ద ఎత్తున సహాయక చర్యలు చేపట్టి బ్రిటిష్ పాలనలోని నిర్లక్ష్యాన్ని తీవ్రంగా విమర్శించారు.

**ఒక దేశం, రెండు భిన్న అభిప్రాయాలు:**

1947 ఆగస్టు 15న, భారత స్వాతంత్ర్యం అనంతరం నెహ్రూ తొలి కేబినెట్లో పరిశ్రమలు మరియు సరఫరా శాఖ మంత్రిగా



నియమితులైన ముఖర్జీ, త్వరలోనే ఆలోచనాత్మక విభేదాలకు గురయ్యారు. నెహ్రూ విధానాలు దేశాన్ని బలహీన పరచడమే కాకుండా, ముందు దేశ సమగ్రతకు ముప్పు వాటిల్లుతుంది అని అనినిత్యం నెహ్రూ తో ధార్మిక, జాతీయ, భారత భవిషత్తుపై వివాదం కొనసాగింది.

**ప్రధాన విభేదాలు:**

భారత విభజన: మత పునాది మీద దేశాన్ని చీల్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.

కాశ్మీర్: ఆర్టికల్ 370ను వ్యతిరేకిస్తూ, ఇది దేశాన్ని చీల్చుతుందని హెచ్చరించారు.అల్పసంఖ్యాక వర్గాల తీరుపై విమర్శలు– పాకిస్తాన్పై నెహ్రూ అనుకూల వైఖరిని ధ్వజమెత్తారు. నెహ్రూ–లియాకత్ ఒప్పందం (1950): తూర్పు పాకిస్తాన్లో హిందువుల హక్కులను (బాంగ్లాదేశ్)నిర్లక్ష్యం చేయడమని విమర్శించారు.1950 ఏప్రిల్లో ఆయన మంత్రి పదవికి రాజీనామా చేసి ఇలా ప్రకటించారు:"దేశాన్ని బలహీనపరిచే విధానాల్లో భాగస్వామిగా ఉండలేను"

**జన సంఘ్ -ఓ ఆశా దీపం.**

దేశ భక్తి, జాతీయవాదం, భారత మూల ధర్మం ఆధారంగా భారతను నిర్మించే దిశగా, భారతీయ జన సంఘ్ స్థాపించారు, అదే నేటి ప్రపంచంలో అతి పెద్ద రాజకీయ పార్టీ "భారతీయ జనతా పార్టీ". అది 1951లో RSS మద్దతుతో ప్రారంభించడం జరిగింది.

**ఆయన ధ్యేయం:**

ఒక దేశం – ఒక రాజ్యాంగం– ఒక జెండా,సాంస్కృతిక జాతీయత,ఆర్థిక స్వేచ్ఛకు తోడు దేశ భద్రత,ప్రత్యేక హోదా అనే భావనను తిరస్కరించడం

**ప్రసిద్ధ నినాదం:**

"ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు ప్రధానులు, రెండు జెండాలు కుదరదు!"

ధర్మ రాజ్యానికి న్యాయ మేధావి సంభాషణలలో పరిపక్వత రాజ్యాంగంపై అవగాహన.ఆయన రాజ్యాంగ రచనా కమిటీ సభ్యుడు కాకపోయినా, సంసత్తులో చేసిన ప్రసంగాలు ఆలోచనాత్మకంగా, దూరదృష్టితో ఉండేవి.

**ఆయన హెచ్చరించిన విషయాలు:**

ఆర్టికల్ 370 వల్ల దేశ విభజన ప్రమాదం,సెక్యులరిజం పేరిట %ష్ట్రఅ% ఓటు బ్యాంకు రాజకీయాలు,అత్యధిక రాష్ట్రల ఆర్థిక నియంత్రణ సరి కాదు,ఆయన సూచించినది. ధ్యాత్మిక ప్రజాస్వామ్యం మరియు వికేంద్రీకరణతో కూడిన ఐక్యత,కాశ్మీర్లో బలిదానం – ఇప్పటికీ అడిగే ప్రశ్నలకు సమాధానం లేదు తుదిశ్వాస తీసుకున్న త్యాగయాత్ర. అప్పట్లో నెహ్రూ తెచ్చిన ఆర్టికల్ 370 కారణంగా భారతీయులు కాశ్మీర్ కు వెళ్లాలంటే పర్మిట్ ( వీసా లాగ) తీసుకోవాలి. కానీ దేశ భక్తి, దేశ ఐక్యతకు కట్టుబడిన స్వర్గీయ ముఖేర్జీ గారు, పర్మిట్ అనే పదాన్ని వ్యతిరేకిస్తూ""జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ? (జన్మనిచ్చిన తల్లి, మాతృ దేశం స్వర్గానికంటే గొప్పవి) అనే స్ఫూర్తితో 1953లో, ఆర్టికల్ 370ను వ్యతిరేకిస్తూ, కాశ్మీర్లో అనుమతి లేకుండా ప్రవేశించేందుకు కాశ్మీర్ సత్యాగ్రహం చేపట్టారు. కానీ దేశానికి ఐక్యత దీపంగా ఎదుగుతున్న స్వర్గీయ ముఖేర్జీ గారిని షేక్ అబ్దుల్లాహ్ ప్రభుత్వం మే 11న అరెస్ట్ చేసి, నిశాత్ గార్డెన్లో (శ్రీనగర్) నిర్బంధంలో ఉంచారు. జూన్ 23, 1953న సందేహాస్పద పరిస్థితుల్లో నిర్బంధంలోనే వారు మృతి చెందారు. కేవలం 51 సంవత్సరాలకే వారు తన ప్రాణాన్ని భారత ఐక్యత కొరకు అర్పించారు. వారి మరణానికి కారణం విచారణ జరపాలని అయన తల్లి నెహ్రూ గారిని వేడుకున్న "మౌనమే" సమాధానం అయింది.స్వర్గీయ ముఖేర్జీ గారి ఆర్టికల్ 370 రద్దు అనే సంకల్పాన్ని, సరిగ్గా 66 సంవత్సరాల తర్వాత భారతీయ జనతా పార్టీ, ప్రధాన మంత్రి మోడీ గారు 2019 రద్దు చేసి స్వర్గీయ శామ్ ప్రసాద్ ముఖేర్జీ గారి ఆత్మకు నిజమైన నివాళులు అర్పించారు. వారి జీవితం ఆశయ సాధనకు ఒక స్ఫూర్తి. ప్రధానంగా2019లో ఆర్టికల్ 370 రద్దు ఆయన స్వప్నానికి న్యాయంసాంస్కృతిక జాతీయత అనే భావనకు ఉదయంవామనుడిగా మొదలైన బీజేపీ "ఇంతింతై వటుడింతయై" ఈ రోజు ప్రపంచంలో అత్యంతపెద్దయిన రాజకీయ పార్టీగా అవతీరంచటానికి స్వర్గీయ ముఖేర్జీ బలిదానం బలమైన స్ఫూర్తి అయ్యింది.డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ, కేవలం రాజకీయ నాయకుడు కాదు. అయన ఒక దేశభక్తుడు, శాస్త్రవేత్త, విద్యావేత్త, సంస్థాపకుడు, చివరికి జాతీయ ఐక్యత కోసం ప్రాణం అర్పించిన వీరుడు.

**జీవితం న తు కాలతః, కర్మణా ఏవ శోభతే!**

అంటే మనం ఎన్ని రాజులు జీవించాము అన్నది కాదు, ఎలా జీవించాం అనేదే ముఖ్యం.



**- డాక్టర్ బూర నర్సయ్య గౌడ్**
**మాజీ ఎంపీ, భువనగిరి**

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న
# పనులను పరిశీలించిన ఎమ్మెల్యేదేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్ బి నగర్, జూన్ 23(వార్త వేదిక సూర్య):** చంపాపేట డివిజన్ పరిధిలోని కర్మన్ ఘాట్ క్రాంతి నగర్ నందు నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న పనులను ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గతంలో మీరు ఈ కాలనీకి సీ.సీ.కెమెరాలు మంజూరు



చేయడం జరిగిందని తెలిపారు. అలాగే మరికొన్ని సీ.సీ.కెమెరాలు మంజూరు చేయాలని కోరారు. దేవాలయం అభివృద్ధి కోసం మీ యొక్క సహాయ సహకారాలు ఉండాలని అన్నారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఈ దేవాలయం చాలా అద్భుతంగా నిర్మిస్తున్నారని కొనియాడారు. తప్పకుండా దేవాలయం అభివృద్ధి




కోసం తన వంతు సహాయసహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. అలాగే మరికొన్ని సీ.సీ.కెమెరాలు మంజూరు చేస్తామని అన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కృష్ణమాచారి, చీర శ్రీనివాస్, ఎల్.బి.నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు రవి ముదిరాజ్, డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు రోజారెడ్డి నాయకులు ఉమ మహేశ్వర్, మల్లేష్ గౌడ్, సదానంద్ రెడ్డి, అంజిరెడ్డి, సత్తిరెడ్డి, సురేందర్ రెడ్డి, రమాదేవి, చందు, మధు, రాజశేఖర్ మరియు క్రాంతి నగర్ కర్మాన్ ఘాట్ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ సత్యనారాయణ గౌడ్, కాలనీ ప్రెసిడెంట్ ఆనంద్, ప్రధాన కార్యదర్శి దివాకర్, అమర్నాథ్, శ్రీరామదాసు శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, మల్లారెడ్డి, కుమారస్వామి, వెంకటేశ్వర్ రెడ్డి, నర్సిరెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# గోల్లూరు గ్రామంలో నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నిక

**మహేశ్వరం, 23జూన్ (వార్త వేదిక సూర్య):** మహజన నేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ, ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల పునర్నిర్మాణ ప్రక్రియలో భాగంగా జులై 7 ఎంఆర్పిఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పండగ వాతావరణంలా గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించడం కోసం గోల్లూరు గ్రామంలో మాదిగల చైతన్య సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.
ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల ఇంచార్జ్ బక్కని రవి మాదిగ సభ అధ్యక్షత వహించగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగల్ల ఉపేందర్ మాదిగ , ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించడం జరిగింది.ఎమ్మార్పీఎస్ ఉద్యమ చరిత్రను, కమిటీ అవశ్యకతను, ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు, మాదిగల కర్తవ్యాన్ని వివరిస్తూ జులై 7న గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా గద్దె నిర్మాణం చేసుకొని ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలని, అన్ని కులాల ప్రజల్ని ఆహ్వానించి పండగ వాతావరణంలా ఘనంగా జరపాలని తెలుపుతూ జాతి ప్రజల్ని చైతన్యం చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ 30 ఏళ్లుగా సాధించినటువంటి లక్ష్యాలు అనగా వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళల పెన్షన్స్ వికలాంగుల పెన్షన్స్ ఉద్యోగాలలో రిజర్వేషన్లు రేషన్ బియ్యం కోట పెంపు ఆరోగ్యశ్రీ సాధించిన ఘనత సమాజంలో వెనుకబాటుతనానికి గురైన ప్రతి కులం వెనుక నిలిచినటువంటి ఏకైక నాయకుడు మందకృష్ణ మాదిగ,ని కొనియాడారు మాదిగలనే చెప్పుకోవడానికే ఆలోచించినా జాతిని దేశ అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ వరించడం జాతి లక్ష్యాన్ని మాదిగల మీద ప్రభుత్వాలకు ఉన్న ప్రేమను తెలియజేసిందని , మందకృష్ణ మాదిగ,తో పాటు యావత్ మాదిగ జాతికి దక్కిన గౌరవం అని కొనియాడారు. భవిష్యత్తులో జాతి నాయకుడు తీసుకున్న నిర్ణయాలను తూచా తప్పకుండా పాటించాలని తన ఆలోచనలకు అనుగుణంగా మాదిగ సమాజం జాతి విలువను తెలుసుకుని ఎమ్మార్పీఎస్ లో భాగస్తులు అవ్వాలని ప్రతి ఒక్కరిని కోరడం జరిగింది,నూతనంగా ఎన్నుకోబడే గ్రామ కమిటీలు పూర్తిస్థాయిలో మాదిగల సమాజం కోసం ఎమ్మార్పీఎస్ ఏ విధంగా కృషి చేసిందో అదేవిధంగా ముందు కు సాగాలని మన



నాయకుడి ఆలోచనని అనుసరిస్తూ జాతిని ముందు ఉంచేలాగా కృషి చేయాలని ప్రతి ఒక్కరిని కోరడం జరిగింది,ఎమ్మార్పీఎస్ గోల్లూరు గ్రామ కమిటీఅధ్యక్షులు :: పెండ్యాల మల్లేష్ మాదిగ,
ఉపాధ్యక్షులు దామెర్లపల్లి ప్రభాకర్ మాదిగ, ప్రధాన కార్యదర్శి నందిపెల్లి నరసింహ మాదిగ,
కార్యదర్శి మంద రాజు మాదిగ,
కోశాధికారి ::మండల లక్ష్మయ్య మాదిగ,సలహాదారులు :: అబ్బేసి ఆనందం మాదిగ,
మహేష్ మాదిగ పి బాలరాజు మాదిగ వినయ్ మాదిగ,
ఎంఎస్ఎఫ్ విద్యార్థి గ్రామ కమిటీ
అధ్యక్షులు:: మంద విష్ణు మాదిగ,
ఉపాధ్యక్షులు మంద కార్తిక్ మాదిగ,
ప్రధాన కార్యదర్శి పెండ్యాల సంపత్ మాదిగ,మాదిగ యువసేన ఎం వై ఎస్ అధ్యక్షులు నాగారం వంశీ మాదిగ ,ఉపాధ్యక్షులుపెండ్యాల గౌతం మాదిగ,ప్రధాన కార్యదర్శి మంద మధు మాదిగ,
మంద వినయ్ మాదిగ,
ఉపాధ్యక్షులు :నందిపెల్లి బాలరాజు మాదిగ,
ప్రధాన కార్యదర్శి మంద మల్లేష్
మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్
అధ్యక్షులు మంద ఆనంద్ మాదిగ,
ఉపాధ్యక్షులు మంద పాండు మాదిగ,ప్రధాన కార్యదర్శి మంద కుమార్ మాదిగ,ఈ కార్యక్రమంలో ఎంఎస్పి రాష్ట్ర కార్యదర్శి మరియు రంగారెడ్డి జిల్లా కో- ఇన్చార్జి చెడిపల్లి రఘువరన్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు రావు గల్ల బాబు మాదిగ, యువకులు కుల పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు..

## ఇక బౌలర్ల వంతు..
# రాహుల్, పంత్ శతక మోత




### ఇంగ్లండ్ లక్ష్యం 371.. ప్రస్తుతం 21/0
### రిషభ్ నయా చరిత్ర

**హెడింగ్లీ:** ప్రతిష్టాత్మక టెండూల్కర్-అండర్సన్ ట్రోఫీలో బోణీ కొట్టేదెవరో నేడు తేలనుంది! ఇంగ్లండ్, భారత్ మధ్య లీడ్స్ వేదికగా ఆద్యంతం ఆసక్తిగా జరుగుతున్న తొలి టెస్టులో ఇరు జట్లనూ విజయం ఊరిస్తుండగా విజేతలుగా నిలిచేదెవరన్నది ఆసక్తిగా మారింది. ప్రత్యర్థి ఎదుట భారత్ 371 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించగా నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లిష్ జట్టు.. ఆరు ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 21 రన్స్ చేసింది.

ఆట ఆఖరి రోజు టీమ్ఇండియా విజయానికి 10 వికెట్లు అవసరం కాగా ఆతిథ్య జట్టుకు 350 పరుగులు కావాల్సి ఉన్న నేపథ్యంలో ఐదో రోజు మ్యాచ్ మరింత రసవత్తరంగా మారనుంది. ఇక నాలుగో రోజు రెండో ఇన్నింగ్స్‌లో భారత్.. 96 ఓవర్లలో 364 పరుగులకు ఆలౌట్ అయింది. కేఎల్ రాహుల్ (247 బంతుల్లో 137, 18 ఫోర్లు) శతకంతో మెరవగా తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ హీరో రిషభ్ పంత్ (140 బంతుల్లో 118, 15 ఫోర్లు, 3 సిక్సర్లు) మరోసారి అదే ఫీట్‌ను పునరావృతం చేసి సరికొత్త చరిత్ర సృష్టించాడు.

#### రాహుల్, పంత్ నెమ్మదిగా..

నాలుగో రోజు ఓవర్ నైట్ స్కోరు 90/2తో బ్యాటింగ్‌కు వచ్చిన టీమ్ఇండియా.. తొలి సెషన్ మొదటి ఓవర్‌లోనే కెప్టెన్ గిల్ (8) వికెట్‌ను కోల్పోవడంతో ఆత్మరక్షణలో పడింది. కార్స్ బౌలింగ్‌లో గిల్ క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. దీంతో రాహుల్, పంత్ అనవసరపు షాట్లకు పోకుండా నెమ్మదిగా ఆడారు. ఈ ఇద్దరూ తొలి సెషన్‌లో 24.1 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేసినా భారత్.. వికెట్ నష్టానికి 63 పరుగులే చేసింది. మూడో రోజు ధాటిగా ఆడిన రాహుల్.. ఫస్ట్ సెషన్‌లో డిఫెన్స్‌కే ప్రాధాన్యమిచ్చాడు. 87 బంతుల్లో అతడు టెస్టులలో 18వ అర్ధ శతకాన్ని అందుకున్నాడు. ఆ తర్వాత అడపాదడపా బౌండరీలు తప్ప భారత ఇన్నింగ్స్ నత్తనడకను తలపించింది. ఈ ద్వయం ఇంగ్లండ్ బౌలర్ల సహనాన్ని పరీక్షించింది.

#### ఝూలు విదిల్చి..

తొలి సెషన్‌లో ఇంగ్లిష్ బౌలర్లను పరీక్ష పెట్టిన రాహుల్-పంత్ జోడీ.. భోజన విరామం తర్వాత ఆటతీరును పూర్తిగా మార్చింది. 153/3తో ఇన్నింగ్స్ కొనసాగించిన ఈ ద్వయం రెచ్చిపోయింది. సెకండ్ సెషన్‌లో 27 ఓవర్లు ఆడి ఏకంగా 5.3 రన్‌రేట్‌తో 145 పరుగులు రాబట్టింది. టంగ్ బౌలింగ్‌లో మూడు బౌండరీలు బాదిన పంత్ 82 బంతుల్లో ఫిఫ్టీ పూర్తిచేశాడు. ఆ తర్వాత బషీర్ ఓవర్లో రెండు సిక్సర్లతో అలరించాడు. మరో ఎండ్‌లో రాహుల్ సైతం జోరు పెంచాడు. బషీర్ బౌలింగ్‌లో ఫోర్ కొట్టి 90లలోకి వచ్చిన అతడు.. 62వ ఓవర్లో ఆఖరి బంతిని స్వీపర్ కవర్ దిశగా ఆడి రెండు పరుగులు తీయడంతో టెస్టులలో రాహుల్ 9వ శతకం పూర్తయింది. ఇక హాఫ్ సెంచరీ తర్వాత 27 బంతుల్లోనే ధనాధన్ ఆటతో 95 మార్కుకు చేరుకున్న పంత్.. సెంచరీకి ముందు కాస్త నెమ్మదించాడు. ఎట్టకేలకు బషీర్ బౌలింగ్‌లో డీప్ పాయింట్ దిశగా సింగిల్ తీసి ఒకే టెస్టులో రెండు శతకాలు నమోదుచేశాడు. టెస్టులలో పంత్‌కు ఇది 8వ సెంచరీ. కానీ బషీర్ పంత్‌ను ఔట్ చేసి 195 పరుగుల నాలుగో వికెట్ భాగస్వామ్యానికి తెరదించాడు.

#### లోయరార్డర్ మళ్లీ..

పంత్ నిష్క్రమణ తర్వాత క్రీజులోకి వచ్చిన కరుణ్ నాయర్ (20)తో కలిసి రాహుల్.. స్కోరుబోర్డును ముందుకు నడిపించాడు. కానీ కొత్త బంతిని తీసుకున్న తర్వాత బ్రైడన్ కార్స్.. రాహుల్‌ను ఔట్ చేశాడు. దీంతో కథ మళ్లీ మొదటికొచ్చింది. కరుణ్.. వోక్స్ బౌలింగ్‌లో అతడికే క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు.





# బారికేడ్లు ఏర్పాటు

**భూదాన్ పోచంపల్లి, జూన్ 23 (వార్తా వేదిక సూర్య):** మండలంలోని జలాల్ పూర్ గ్రామం బాలాజీ వెంచర్ ఆర్చి వద్ద పోలీసులు సోమవారం సాయంత్రం భారీకేడ్లు ఏర్పాటు చేశారు. జలాల్‌పూర్ లోని 80 సర్వే నెంబర్లలో ప్రభుత్వ భూమిలో పేదలు గుడిసెలు వేసుకున్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా గుడిసెలు వేయడం చట్ట విరుద్ధమని, అధికారులు చెప్పిన వినకపోవడంతో గ్రామస్తులు లబ్ధిదారులు ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. గ్రామస్తులు వినకపోవడంతో లోనికి వెళ్లకుండా రహ దారిలో బారికేడ్లను ఏర్పాటుచేసి. గుడిసెలు వేసిన ప్రదేశంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఏ సీ పీ మధుసూదన్ రెడ్డి, సిఐ రాములు, స్థానిక ఎస్సై కంచర్ల భాస్కర్ రెడ్డి, ఏఎస్ఐ సైదిరెడ్డిలు పాల్గొన్నారు.

## మోత్కూరు ఎస్.హెచ్.ఓగా
## సిఐ వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరణ

**మోత్కూరు, జూన్ 23 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్.హెచ్.ఓ) సీఐ సి. వెంకటేశ్వర్లు సోమవారం నాడు తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. రాచకొండ ఎస్.బి.లో పనిచేసిన ఆయన బదిలీపై మోత్కూరుకు వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఎస్ ఐ నాగరాజు ఒక కేసు విషయంలో ఉన్నతాధికారులు ట్రాన్ ఫర్ చేసిన విషయం తెలిసిందే.



ఈ సందర్భంగా సీఐ.సి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలు ఏలాంటి సమస్యలు ఉన్న తమను నేరుగా సంప్రదించవచ్చని అన్నారు.శాంతి భద్రతల విషయంలో ప్రజలు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

## కోతుల బెడదను నివారించాలి:సిపిఐ

**మోత్కూరు, జూన్ 23 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు పట్టణంలో కోతుల బెడదను నివారించాలని సిపిఐ పట్టణ ప్రధాన కార్యదర్శి బోయిని ఉప్పలయ్య అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ కోతులు ఇండ్లలో జరబడి మనుషులను భయ భ్రాంతులకు గురి చేయడమే కాకుండా ఇంట్లో ఉన్న వస్తువులను తీసుకెళ్తున్నాయని తెలిపారు. అదేవిధంగా రోడ్డు, వీధులలో వస్తువులతో వెళ్తున్న బాటసారులపై కోతులు గుంపులుగా వచ్చి ఆ కారణంగా తరచుగా కరుస్తున్నాయని వాటిని వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి తరలించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

## పేదలకు ఇళ్లు ఇచ్చిన ఘనత
# కాంగ్రెస్ ప్రభుత్వానిదే

**- మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి**

**దేవరకొండ,23జూన్ (వార్త వేదిక సూర్య):** పేదలగు ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్దే, ఇందిరమ్మ ఇళ్ళను త్వరగా పూర్తి చేయాలని మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి సూచించారు. సోమవారం మండల పరిధిలోని ఉమ్మడి కొలుమంతల పహాడ్ గ్రామపంచాయతీ పరిధిలో కొత్తబావి, కేశ్య తండా, కొల్ మంతల్ పహాడ్,మంత్రియా



తండా తదితర గ్రామాలలో లబ్ధిదారుల ఆహ్వానం మేరకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. పేదలకు ఇల్లు ఇచ్చిన ఘనత గతంలోనూ, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందుతుందన్నారు. పదేళ్ల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏ గ్రామంలో ఒక్క ఇల్లు పంపిణీ చేయలేక పోయిందని విమర్శించారు. ఈ పథకం నిర్విరామంగా కొనసాగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందుతాయి అన్నారు. దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి రామావత్ రాణి రాజు నాయక్,మాజీ సర్పంచ్ మాడుగుల యాదగిరి, రవి , రామస్వామి, ఏరుకొండ రాము, కృష్ణ, శేఖర్, మావిళ్ళ యాదయ్య, బుచ్చయ్య, భాస్కర్,శ్రీనివాస్,జబ్బు యాదగిరి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305**, Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**